ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 15, మార్చి 2024 16 పేజీలు

## ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి






16వ పేజీలో...

## ప్రశాంతంగా ముగిసిన..
# ఇంటర్ పరీక్షలు

ఖమ్మం,మార్చి14, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి .ఎక్కడా ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా ముగిశాయి.జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సారథ్యంలో ఈ పరీక్షలు విజయవంతంగా ముగించారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం,ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులకు గురువారంతో ఈ పరీక్షలు ముగియడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.జిల్లా కలెక్టర్

- మొదటి సంవత్సరంలో 977 మంది విద్యార్థులు గైర్హాజరు
- ద్వితీయ సంవత్సరంలో 508 మంది విద్యార్థులు డుమ్మా
- ముగ్గురు విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు
- నేడు,రేపు ఒకేషనల్ విద్యార్థులకు పరీక్షలు



2 లో..



## ఆలయ అభివృద్ధికి..
# అడుగులు!
## భూ సేకరణ ప్రణాళికలు

- భూ నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజ్
- నివేదిక కోసం జాయింట్ కమిటీ
- రామాలయం ప్రగతికి కలెక్టర్ కసరత్తు
- రామభక్తుల్లో హర్షాతిరేకాలు

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం రామాలయం ప్రగతికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వచ్చి వెళ్ళిన తదుపరి ఆలయ ప్రగతికి సంబంధించి కసరత్తులు ముమ్మరం అయ్యాయి. భద్రాద్రి రామాలయం ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకున్న నేపథ్యంలో ఇక భద్రగిరి ప్రగతి బాట పట్టనుందన్న సంతోషం సర్వత్రా వ్యక్తం అవుతోంది. త్వరలోనే సుందర భద్రాద్రి సాధ్యమవుతుందని పలువురు విశ్వసిస్తున్నారు. జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అల రామాలయం ప్రగతి నమూనా తయారీలో బిజీ అయ్యారు. దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి తనదైన శైలిలో ముందడుగు వేస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

2వ పేజీలో...

14వ పేజీలో...



## అంతరించి పోతున్న..
# వన్య ప్రాణులు

- అర్బన్ పార్కులో ఖాళీ అవుతున్న" చుక్కల దుప్పులు "
- వీధి కుక్కల మాటున వేటగాళ్లు
- నియంత్రించడంలో విఫలమైన అటవీశాఖ
- జంతు ప్రేమికుల్లో ఆందోళన

సత్తుపల్లి, ప్రభాతవార్త:




## డ్రైవరా..
# తహశీల్దారా?

- రిజిస్ట్రేషన్లలో అందిన కాడికి దండుకుంటున్నారంటూ విమర్శలు
- డిజిటల్ 'కీ' తో డ్రైవర్ కాసుల పంట
- పైసలు లేకుంటే ఫైలు కదిలేదని లేదనే ఆరోపణలు
- ఏకంగా తహసీల్దార్ ఛాంబర్‌లోనే మకాం వేస్తున్న కన్సల్టెన్సీ
- పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు

చింతకాని, ప్రభాతవార్త ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అనే చందంగా తహసీల్దార్ కార్యాలయంలోని ఓ అధికారి నేరుగా బేరాలు కుదుర్చుకుంటుంటే ఆయన కింద పని చేసే వారు ఇంకెందుకు ఆగుతారు అదురు బెదురు లేకుండా ఏకండా దండుకుంటున్న దుస్థితి మండల తహసీల్దార్ కార్యాలయంలో చోటు



2 లో..





2 లో..

## అనుమతులు లేకుండా యథేచ్ఛగా
# అక్రమ నిర్మాణాలు

- చోద్యం చూస్తున్న అధికారులు
- మళ్లీ తెరపైకి వచ్చిన అక్రమ కట్టడాలు
- కలెక్టరేట్‌కు అతి సమీపంలోనే నిర్మాణం
- అక్రమార్కులకు అండగా అధికారులు.?

కొత్తగూడెం, ప్రభాతవార్త: "గతంలో అక్కడ నిర్మాణాలు జరిగాయి...అయితే ఈ నిర్మాణానికి అధికారుల అనుమతులు లేవని

# ఆలయ అభివృద్ధి అడుగులు ..!

(మొదటి పేజీ తరువాయి..)

-భూ సేకరణ ప్రణాళికలు

భద్రాచలం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం. చాలా ఏండ్లుగా ఆలయ అభివృద్ధిపై ప్రకటనలు తప్ప అంతకు మించి ముందుకు సాగిన పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాద్రి రామాలయం ప్రగతిపై దృష్టి సారించింది. ఇటీవల భద్రాచలం వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి రాముడిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రగతికి సంబంధించిన నివేదికను కోరారు. ఈ క్రమంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యి ఆలయ అభివృద్ధి విషయమై ముందడుగులు వేస్తున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రెవెన్యూ, పంచాయతీ, దేవస్థానం తదితర అధికారులతో సమీక్ష సమావేశం జరిపి రామాలయం ప్రగతిపై తగు నివేదికలను కోరారు. ఆలయ అభివృద్ధికి ప్రధాన సమస్యగా భూ సమస్యనే ఉంది. దీనిపై ముందస్తుగా ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఆలయం చుట్టూ ఎన్ని ఇళ్ళులు ఉన్నాయి....? వాటిలో ఎన్ని ఇండ్లు తొలగించాల్సి ఉంటుంది ...? అందుకు ఎంత ఖర్చు చేయాల్సి వస్తుందన్న విషయంపై కలెక్టర్ పూర్తి స్థాయి నివేదిక కోరారు. మూడు రోజుల్లో ఇందుకు సంబంధించి నివేదికను అందించాలని కలెక్టర్ ఆదేశించడంతో రెవెన్యూ అధికారులు, భూ సర్వేయర్ ఆ పనిలో నిమగ్నమయ్యారు. భూ నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ అనుసరించి అనుకూల భూమిని సేకరించే పనిలో కూడా రెవెన్యూ అధికారులు పడ్డారు. రాముని భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి ..? ఏమేమీ భూములు కోర్టు పరిధిలో ఉన్నాయి ..? పెండింగ్ కోర్టు కేసుల విషయమై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఇందుకు సంబంధించి దేవస్థానం అధికారులను కలెక్టర్ నివేదిక కోరారు. యుద్ధ ప్రాతిపదికన రామాలయం అభివృద్ధికి సంబంధించి కసరత్తులు జరుగుతున్న నేపథ్యంలో ఇక ఆలయం ప్రగతి బాట పట్టడం తథ్యమన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

-రామభక్తుల్లో హర్షాతిరేకాలు

భద్రాద్రి రామాలయం అభివృద్ధికి సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాస్టర్ ప్లాన్ రూపొందించబడింది. కానీ అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం ఈ మాస్టర్ ప్లాన్‌ను కొద్ది మార్పులతో అమలు చేయనున్నట్లు తెలుస్తుంది. ఆలయం చుట్టూ ఇండ్లను తొలగించడం ఖాయంగా కనిపిస్తుంది. మాఢవీధులను పెద్ద ఎత్తున విస్తరించనున్నట్లు తెలుస్తుంది. రెండవ ప్రాకారం నిర్మాణం జరిగితే ఆలయంకు మరింత శోభ వస్తుంది. మొదటి ప్రాకారం వైదిక కార్యక్రమాలకు వేదికగా ఉపయోగించనున్నారు. రెండవ ప్రాకారంలో ఆలయ నిర్వహణలకు సంబంధించి అన్ని రకాల కార్యకలాపాలను ఇందులో నిర్వహించేలా సమాలోచనలు చేస్తున్నారు. ఆలయ సమీపంలో నీటి కొలను నిర్మాణం గత ప్లాన్‌లో ఉండగా .. ఈ నూతన ప్లాన్‌లో ఉంటుందా లేదా అన్నది ప్రశ్నార్థకమే. భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు కూడా సమాలోచనలు జరుపుతున్నారు. ఎట్టకేలకు భద్రాద్రి రామాలయం అభివృద్ధికి అడుగులు పడుతున్న నేపథ్యంలో రామభక్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మరికొద్ది రోజుల్లోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# డ్రైవరా.. తహసీల్దారా..?

(మొదటి పేజీ తరువాయి..)

చేసుకున్న పరిస్థితులు లేకపోలేదు. అదేవిధంగా రిజిస్ట్రేషన్లలో వీలైనంత మేరకు చేతివాటం తీసుకుంటూ సర్టిఫికెట్ల జారీలో కూడా అందిన కాడికి దోచుకుంటున్న దుస్థితిపై వార్త ప్రత్యేక కథనం..

వివరాల్లోకి వెళ్లితే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డ్రైవర్ అతనికి తోడు ఆపరేటర్ ఇద్దరు తహసీల్దార్‌గా అవతారం ఎత్తి ఎంతొస్తే అంత బేరాలు కుదుర్చుకుని జేబుల్ని నింపుకుంటున్నారని అలా నింపుకున్న డబ్బుల్ని అందరూ కలిసి తలపోగు వేసుకుంటున్న పరిస్థితి దాపురించిందని బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తహసీల్దార్ వాడవలసిన డిజిటల్ కీ'ని డ్రైవర్ వాడుతూ నేరుగా అతనే తహసీల్దార్ అన్నట్టు కంప్యూటర్ రూంలో కూర్చుని సర్టిఫికెట్లను సైతం సర్టిపై చేసిన సంబంధిత సర్టిఫికెట్లను మంజూరు చేస్తున్నాడంటే వారి బరితెగింపు ఏ స్థాయిలో చేరిందో దీన్ని బట్టి మాస్తే అర్థం అవుతుంది. అంతేకాకుండా రిజిస్ట్రేషన్లలో కూడా ఒక్కొక్క రిజిస్ట్రేషన్‌కు నాలుగు నుంచి 6వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని కొందరు తెలిసిన వాళ్లు అయితే రెండు నుంచి 4 వేల వరకు తీసుకుంటున్నారని ఇలా ఫిక్స్‌డ్ రేటు పెట్టి వసూలు చేస్తున్నారంటూ పలువురు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో చింతకాని మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలో రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలియడంతో ఇక అవినీతికి హద్దు, అదుపు లేకుండా పోయింది. నేరుగా తహసీల్దార్ కార్యాలయంలోని ఆపరేటర్ ఓ అధికారి డ్రైవర్ రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ వాళ్లతో చేతులు కలిపి బేరాలు కుదుర్చుకుని ఏ రోజు ఆ రోజు ఎంతమేరకు వస్తే అన్ని డబ్బులు ఎన్ని రిజిస్ట్రేషన్లు చేస్తే అంత శాతం ఎంత వస్తాయో అవన్నీ కూడా సంబంధిత కన్సల్టెన్సీ కార్యాలయంలో పని చేసే ఆపరేటర్ ఓ అధికారి డ్రైవర్, ఇద్దరు కలిసి సంబంధిత కన్సల్టెన్సీ వారితో నుంచి పంపకాలు జరుపుకుంటున్నారని కూడా జోరుగా విమర్శలు వస్తున్నాయి. రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ వారు రైతు దగ్గర ల్యాండ్ విలువను బట్టి ఒక్కొక్క ఎకరానికి 11500 రూపాయలు చలానా కట్టుకుని స్లాట్ బుక్ చేస్తే సదరు రైతు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుంటాడు కాని అలా ఏమీ ఇక్కడ జరగడం లేదు. చలానా దగ్గర నుంచి స్లాట్ దగ్గర నుంచి చివరికి రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు కన్సల్టెన్సీ వారే తహసీల్దార్ చాంబర్‌లో మకాం వేసి అన్ని వాళ్లే అన్నట్టుగా పనులన్నీ చక్కబెట్టుకుని సాయంత్రానికి ఎవ్వరు లెక్కలు చూసుకునే పరిస్థితి లేకపోలేదని రైతుల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత దోచుకుంటున్నాగాని ఎవరూ పట్టించుకోవడం లేదనే రైతులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న చింతకాని తహసీల్దార్ కార్యాలయంలో ఇంత జరుగుతున్నా గాని పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కొరడా ఝులిపించి వారిపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

అలాంటిదేమీ లేదు అనంతుల రమేష్, తహసీల్దార్

తహసీల్దార్ కార్యాలయంలో డిజిటల్ 'కీ' డ్రైవర్ చేతిలో ఉందని, ఆ డ్రైవర్ సర్టిఫికెట్లు కంప్యూటర్‌లో మంజూరు చేస్తున్నాడని, అంతేకాకుండా కన్సల్టెన్సీ వారితో చేతులు కలిపి రిజిస్ట్రేషన్‌లో కూడా చేతివాటం అందుతుందని, అందిన కాడికి దోచుకుంటున్న రెవెన్యూ అధికారుల తీరుపై వార్త వివరణ కోరగా అటువంటిది ఏమీ లేదని, డిజిటల్ కీ నా దగ్గరే ఉంటుందని తహసీల్దార్ రమేష్ తెలిపారు.

# నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి కొత్తగూడెం పట్టణంలోని విద్యానగర్ కాలనీకు చెందిన వనం సుధాకర్, మల్లికా కామేశ్వరి దంపతులు రూ.1లక్షను విరాళంగా సమర్పించారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌కు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహింపజేయగా, అర్చకులువేదాశీర్వచనం అందజేశారు.

# అక్షర శిల్పికి ఆత్మీయ సన్మానం

సారపాక, ప్రభాతవార్త :

అక్షరమే ఆయుధంగా భవిష్యత్తు తరాలకు పరిచయం చేసిన విద్యావేత్త అయిన బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీవీఆర్ఆర్‌ను సారపాకలోని బ్రిలియంట్ ప్రాంగణంలో గురువారం పలువురు ఘనంగా సన్మానించారు. పలు పోటీ పరీక్షల్లో బ్రిలియంట్ విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు విజయబాహుటా ఎగురవేయడం పట్ల పలువురు ప్రముఖులు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనియన్ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, బీఎంఎస్ నేత వెంకటేశ్వర్లు, సీపీఐ నేత ముప్ప వెంకటేశ్వర్లు( లడ్డా, విష్ణుమూర్తి, వై.కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈడబ్ల్యూపిఏ సంస్థ ఔదార్యం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బట్టిగూడెం, ఉర్లదోసపాడు, నకిరిపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఎదుళ్ళచెరవు వలస ఆదివాసీ గ్రామీలకు గూంజ్ సంస్థ సహకారంతో సేవా స్వచ్ఛంద సంస్థ(ఎస్ఈడబ్ల్యూపిఏ) ఆధ్వర్యంలో ఒక కుటుంబానికి అవసరమైన బట్టలు కలిగిన బ్యాగులను మూడు గ్రామాలలోని 100 కుటుంబాలకు 100 బ్యాగులను సరఫరా చేశారు. క్రమైఖ్య సౌదర్యం కార్యక్రమంలో భాగంగా సేవా సంస్థ డైరెక్టర్ కృష్ణారావు, గూంజ్ సంస్థ సభ్యులు తిరుపతిరావు, పరివర్తన సేవా సమితి అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ కామిరెడ్డి నాగిరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ కోఆర్డినేటర్లు నల్లమోతు సురేష్, హరిబాబు, వాలంటీర్లు పద్దం రాజు, రమేష్, చందు పాల్గొన్నారు.

# వస్తు,సేవల లోపాలపై కమీషన్‌ను ఆశ్రయించాలి

ఖమ్మం లీగల్, మార్చి14, ప్రభాతవార్త:-

వస్తు,సేవల లోపాలపై జిల్లా వినియోగదారుల కమీషన్‌ను ఆశ్రయిం చాలని చైర్మన్ వి.లలిత సభ్యురాలు ఏ.మాధవిలత అన్నారు. శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా కమీషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. వినియోగదారుల రక్షణ చట్టం 1986 స్థానంలో కొత్తగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019ను తీసుకురావడం జరిగిందని, యోగదారులకు నష్టం వాటిల్లి నప్పుడు జవాబుదారులు, కారకులను జరిమా నాతో సరిపెట్టకుండా కఠిన శిక్షలు,జైలుకు పంపడానికి కూడా వెనుకాడని విధంగా ఈ కొత్త చట్టం వినియోగదారులకు రక్షణగా నిలుస్తోందని చెప్పారు. వస్తు కొనుగోలు ఏ రూపంలో చేసినా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, మల్టీ లెవల్ మార్కెటింగ్) వినియోగ దారుడిగానే పరిగణిస్తూ కొత్త చట్టంలో రక్షణ కల్పించారని, వినియోగ దారుడు మోసపోయి నప్పుడు ఆ వస్తువు ఎక్కడ కొనుగోలు చేసినా సరే ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్‌లో ఇప్పటి వరకు 10,100 కేసులు దాఖలు కాగా 9,922 కేసులను పరిష్కరించారు.ఇంకా 178 కేసులు పెండిం గ్‌లో ఉన్నాయి. కీలకమైన 85కేసుల్లో రూ.1,41,15,399లను కక్షిదారులకు నష్ట పరిహారంగా ఇప్పించాము. కేసుల స్థితిని తెలుసుకు నేందుకు ప్రస్తుతమున్న కాన్ఫోనెట్ వెబ్‌సైట్ స్థానంలో కొత్తగా ఈ జాగృతి అనే వెబ్‌సైట్.యాప్‌ను ప్రవేశపెడుతున్నారు. ఇది మార్చి 20 నుంచి అందుబాటులోకి వస్తుందన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

వి.పి.గౌతమ్ నిరంతరం పరీక్ష సరళిని పర్యవేక్షిస్తూ పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పలు శాఖలకు చెందిన అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సక్సెస్‌ఫుల్‌గా పరీక్షలను ముగించేందుకు చర్యలు చేపట్టారు.ఈ దఫా జరిగినా మొదటి సంవత్సరం పరీక్షల్లో జనరల్ విద్యార్థులు 16015మంది ఒకేషనల్ విద్యార్థులు 2466మంది కలుపుకొని మొత్తం 18481 మంది విద్యార్థులకు గాను 17504 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో జనరల్ విద్యార్థులు 682 ఒకేషనల్ విద్యార్థులు 295 మంది కలుపుకొని మొత్తం 975 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.అదే విధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 15095,ఒకేషనల్ విద్యార్థులు 2192 మంది కలుపుకొని 18097 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, జనరల్‌లో 15484మంది విద్యార్థులు, ఒకేషనల్‌లో 2105 మంది విద్యార్థులు కలుపుకొని మొత్తం 17589మంది పరీక్షకు హాజరయ్యారు.పరీక్షకు హాజరు కాని వారిలో జనరల్‌లో 421 ఒకేషనల్‌లో 87 మంది కలుపుకొని మొత్తం 508 మంది పరీక్షకు దుమ్మా కొట్టారు.ఈ ఏడాది జరిగిన పరీక్షల్లో మొత్తం ముగ్గురుపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అయ్యాయి.ఈ దఫా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో రెగ్యులర్ విద్యార్థుల వివరాలు మాత్రమే అధికారులు పొందుపర్చారు.వీరు కాకుండా అనేక మంది మంది విద్యార్థులు గతంలో పలు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయిన వారు,ఇంటికాడా ఉంటూ ప్రైవేట్‌గా ఆన్‌లైన్‌లో ఫీజులు కట్టి పరీక్ష వ్రాసేందుకు సిద్ధపడిన వారు అనేక మంది పరీక్షలకు హాజరుకాలేదు.ఇక ఒకేషనల్ విద్యార్థులకు పరీక్షలు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. వీరు నేడు మొదటి సంవత్సరం రేపు ద్వితీయ సంవత్సరం పరీక్షలు కొనసాగనున్నాయి.ఈ విద్యార్థులు 4 పరీక్షా సెంటర్లలో పరీక్షలు వ్రాయనున్నారు.

# అనుమతులు లేకుండా యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి..)

తెలడంతో కొన్ని రోజులు నిలిచిపోయిన నిర్మాణ పనులు... తాజాగా ప్రారంభమయ్యాయి... ఇన్ని రోజులు అసలు ఆ నిర్మాణం జరగకపో వడంతో ఎవరు పట్టించుకోలేదు... కానీ దర్జాగా నిర్మాణ పనులు చేయి స్తుంటే అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు..." ఇదేదో మారు మూల ప్రాంతంలో జరుగుతుందేమో అనుకుంటే మీరంతా పప్పులో కాలేసినట్లే.. ఎందుకంటే జిల్లా కలెక్టరేట్‌కు అతి చేరువలో నవభారత్‌లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ఎదురుగా ఈ నిర్మాణ పనులు జరుగు తున్నాయి. జిల్లా అధికారులు అందరూ ఐడీవోస్ కార్యాలయంలోనే ఉంటారు. అయినా కానీ సదరు అక్రమార్కులు అనుమతులు లేకుండానే దర్జాగా నిర్మాణాలు సాగిస్తున్నారు. ఎక్కడైనా ఎవరైనా తమకు ఇల్లు లేదని, జాగ లేదని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటామని నిరుపేదలు ప్రయత్నిస్తే వెంటనే అడ్డుకునే అధికారులు ప్రధాన రహదారి పక్క న ఇంత దర్జాగా అక్రమ నిర్మాణం జరుగుతున్నా కానీ ఎవరూ పట్టిం చుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే సదరు నిర్మా ణం జరుగుతుంది రోడ్డు పక్కనే ఉంటుంది. ఈ నిర్మాణాన్ని పరిశీలిస్తే అసలు ఆ జాగాలో ఎలాంటి నిర్మాణం చేపట్టకూడదనేది అవగత మవుతోంది. అయితే ఇటీవలే ఈ నిర్మాణానికి పైన స్లాబ్ కూడా వేశారు. ఇదంతా మున్సిపల్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందని, అధికా రులు కూడా తమకు కావాల్సినంత మామూళ్లు వస్తున్నాయి కదా ఇక మనమెందుకు అడ్డుపడాలని అనుకుంటున్నారో ఏమో కానీ ఈ అక్రమ నిర్మాణానికి అనధికారికంగా అనుమతులు ఇచ్చి దగ్గరుండి మరి నిర్మాణం చేయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా, అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఇందుకు సహకరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని పాల్వంచ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు పంచాయతీ ఐటిసి ఫంక్షన్ హాల్ నందు జిపిఆర్ఎస్ ట్రస్ట్, బ్రింద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు గురువారం నిర్వహించారు. మేక వసంత నిర్వాహకులు గుర్రం సత్యనారాయణ నిపుణులైన వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని స్థానిక తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డిలు ప్రారంభించారు. శిబిరంలో సారపాక పరిసర ప్రాంత 300కు పైగా ప్రజలకు వైద్య పరీక్షలు చేసి వారికి వైద్యుల పర్యవేక్షణలో తగిన మందులు అందించారు. ఈ వైద్యశిబిరంలో డా.పి.పవన్ (ఎం.డీ), డా.కృష్ణ (ఎండీజన్) డా.సాత్విక్ (ఎంబీబీఎస్) డా.వసుధ (ఎంబీబీఎస్), రామస్వామి (జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్), వారి సిబ్బంది రోగులకు వైద్యసేవలను అందించారు. ఈ సందర్భంగా హస్పిటల్ నిర్వాహకులు సత్యనారాయణ మాట్లాడుతూ .. ఆ ప్రాంత పేద ప్రజలకు 50 శాతం రాయితీతో వైద్య సేవలను అందించడమే కాకుండా హస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన వారికి ఏడు రోజు పాటు నిత్యావసర సరుకులను అందజేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీల్‌శర్మ, ఏపీఎం నాగార్జున, బ్యాంకు మేనేజర్‌లు, పంచాయతీ కార్యదర్శి మురళి, ఐకేపీ సిబ్బంది, వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో చోరీ

అశ్వారావుపేట రూరల్, మార్చి 14 (ప్రభాతవార్త): మండల పరిధిలోని నారాయణపురం పంచాయతీ జగన్నాథపురంలో ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాథపురంకు చెందిన గుండె వెంకటరత్నం, అమల భార్యభర్తలు కాగా వెంకటరత్నం మండలపల్లి రైస్‌మిల్‌లో ముఠాపనికి వెళ్ళగా భార్య గృహజ్యోతి కరెంట్ బిల్లు పనిమీద అశ్వారావుపేట ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్ళింది. ఈ క్రమంలో తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో గల రూ.21వేల నగదు, బంగారువస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి తాళాలు పగులగొట్టి ఉండటంతో వారు లబోదిబో మన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు




కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 14 - (ప్రభాతవార్త): గత నెల 28వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచనారాణి తెలిపారు. ఒకరోజు మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తే మరుసటి రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగాయి. ఇలా గత నెల 28వ తేదీ నుంచి ఈ నెల 14వ తేదీ వరకు జరిగాయి. చివరిరోజు పరీక్షా కేంద్రాల వద్ద సిబ్బంది విద్యార్థులను తనిఖీలు చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. చివరిరోజు కెమిస్ట్రీ పేపర్2, కామర్స్ పేపర్2 పరీక్ష రాశారు. మొత్తం 8456 మంది విద్యార్థుల్లో జనరల్ 7031, ఒకేషనల్‌లో 1425 మంది పరీక్ష రాయాల్సి ఉండగా జనరల్‌లో 6861 మంది, ఒకేషనల్‌లో 1307 మంది కలిపి మొత్తం 8168 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. జనరల్‌లో 170, ఒకేషనల్‌లో 118 మంది కలిపి 288 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## నేటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం

### - జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 14 - (ప్రభాతవార్త): వేసవి ఎండల దృష్ట్యా జిల్లాలోని అన్ని పాఠశాలలకు శుక్రవారం నుంచి ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకటేశ్వరచారి ప్రకటించారు. ఇందులో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులను పంపించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 7.45 గంటలకు మొదటి బెల్, 7.50 గంటలకు రెండో బెల్ తర్వాత ప్రేయర్ ఉంటుందని, ఉదయం 8.00-8.40 గంటలకు వరకు మొదటి పిరియడ్, 8.40-9.20 గంటల వరకు రెండో పిరియడ్, 9.20-10.00 గంటల వరకు మూడో పిరియడ్ ఉంటుందన్నారు. 10.00-10.20 గంటలకు ఇంటర్‌వెల్ ఉంటుందని, 10.20-11.00 గంటల వరకు నాల్గవ పిరియడ్, 11.00-11.40 గంటల వరకు ఐదవ పిరియడ్, 11.40-12.30 గంటల వరకు ఆరవ పిరియడ్ ఉంటుందని ఉంటుందని, ఆ తర్వాత విద్యార్థులకు రాగిజావ అందించి పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని సమస్త పాఠశాలల యాజమాన్యాలు తప్పక అమలు చేయాలని సూచించారు.

## రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య



ఎర్రుపాలెం, మార్చి 14, (ప్రభాతవార్త): తొండలగోపారం-ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ల మధ్య గురువారం ఓ యువకుడు గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎర్రుపాలెం మండలం పెద్దగోపారం గ్రామానికి చెందిన మందా రాజు(17) అనే యువకుడు తనకు ఉన్న వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. ఖమ్మం జీఆర్‌పీ ఎస్ఐ భాస్కర్‌రావు, మధిర జీఆర్‌పీ ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయిని నిర్మూలించడానికి అందరి సహకారం అవసరం: సిఐ



పాల్వంచ క్రైం, మార్చి 14 - (ప్రభాతవార్త): గంజాయి సేవనాన్ని, రవాణాను అరికట్టడానికి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు నేతృత్వంలో పోలీస్‌శాఖ కృతనిశ్చయంతో ముందుకు సాగుతుందని, అందుకు ప్రతీ ఒక్కరూ పోలీస్ శాఖకు సమాచారం ఇచ్చి సహకరించాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ కోరారు. బుధవారం పాల్వంచలో గంజాయి పట్టుబడటం, అందులో ఏడుగురు యువకులు ఉండటం, ముఖ్యంగా వారిలో నలుగురు పాల్వంచ వారై ఉండటంతో గురువారం సీఐ కార్యాలయంలో ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... గంజాయి రవాణాని అరికట్టడానికి పోలీస్‌శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసిందని, ఆ క్రమంలోనే గంజాయి పట్టుకోగలిగామని, నిందితులను రిమాండ్ చేయగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ అడిషనల్ ఎస్సై రాఘవయ్య, రూరల్ ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాకు మారుపేరు పాల్వంచ






పాల్వంచ క్రైం, మార్చి 14 - (ప్రభాతవార్త): ఇసుక మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా పాల్వంచ మారుతోంది. పేట చెరువు, బంగారుజాల, రంగాపురం, పాత పాల్వంచ రంగాపురం, తోగ్గూడెం, నవభారత్‌లకు పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో పలువోట్ల ఇసుక రవాణా జరుగుతుంది. దీంతో ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొడుతున్నారు. చాలా మంది ఇదే జీవన వృత్తిగా ఎంచుకొని అక్రమ రవాణాకు తెరలేపారు. అధికారులకు ఎంతోకొంత ఇచ్చేసి వారు మాత్రం లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారు. పాల్వంచకు చెందిన ఓ వ్యక్తి పాల్వంచ నుంచి చింతలచెరువు కట్ట మీదుగా అక్రమంగా గట్టాయిగూడెంకు ఇసుక రవాణా చేస్తున్నాడు.అధికారులు కూడా చూసీచూడనట్లుగానే వ్యవహరిస్తున్నారు., ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



అశ్వారావుపేట అర్బన్, మార్చి 14 (ప్రభాతవార్త): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. తిరుమలకుంట గ్రామానికి చెందిన పొట్టా రంగారావుకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో గృహోపకరణాలు, వస్తువులు కాలిపోయాయి. దాదాపు రూ.1లక్ష నగదు, దుస్తులు, బంగారు వస్తువులు, పొలాలకు సంబంధించిన పట్టా దార్ పాస్‌పుస్తకాలు, ఇతర దస్తావేజులు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయగా వారు వచ్చి మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.

# నేరాలు-దారుణాలు

## వలస కార్మికుడు అనుమానాస్పద మృతి



ముదిగొండ,మార్చి 14, (ప్రభాతవార్త): ముదిగొండ సమీపంలో న్యూలక్ష్మీ పురం జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి కంకర కుప్పలపై అనుమాన ప్పదమైన మృతదేహాన్ని గురు వారం ఉదయం అటుగా వెలుతున్న స్థానికులు గుర్తించి వెంటనే ముదిగొండ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ముదిగొండ ఎస్సై నరేష్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నట్లుగా సమాచారం.


### ప్రకటన

భద్రాచలంలోని ముత్యాలమ్మ గుడి వెనక గల కొత్త కాలనీలో , 6/1 సర్వే నెంబరు గల భూమిలో తూర్పు పడమర మున్సిపాలిటీ రోడ్డు ఉత్తరం భీమపాక వెంకటేశ్వర్లు దక్షిణం కుర్రి సత్యం , సరిహద్దులలో 3 సెంటులలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కలిగే ఉండి ఇంటి వెనక మరొక మూడు సెంట్లు ఖాళీ స్థలం ఉన్న స్థిరాస్తి నేను అనగా కంచర్లపల్లి రామకృష్ణ బాయ్ w/o జగన్మోహనరావుకి చెందినది ఇట్టి ప్రాపర్టీని ఎవరైనా కొనుగోలు చేసిన చల్లదని, అట్టికొనుగోలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలియజేస్తున్నాము. ఇట్టి భూమిపై ఎవరికి ఎటువంటి హక్కులు లేవు . ఈ ఇంటికి సంబంధించి ఎవరికైనా ఎటువంటి అనుమానాలు ఉన్నఈ ఇంటికి సంబంధించి ఎవరికైనా ఎటువంటి అనుమానాలు ఉన్న సమాచారం కొరకు 9505236811 నెంబర్‌కు సంప్రదించగలరు.



**DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-1**

3rd Floor, Triveni Complex, Hotel Palace Heights Building, Abids, AT HYDERABAD.

**O.A. No. 321 OF 2023**

Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

**Union Bank Of India,**

**Vs**

**Mrs Kukkalakunta Kavitha and others**

To

**5) Mr Neerukonda Naga Kishore, Major, Male, S/o.Subba Rao,** R/o.Sayannarao Palem Village, Dammapeta Mandal, Bhadrardi Kothagudem District- 507306, T.S. ...5th **Defendant**

**SUMMONS / SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION**

Whereas, **O.A. No.321 of 2023** is listed before Registrar, DRT-I On : **04-03-2024.**

Whereas the Honourable Tribunal-1, is pleased to issue summons/ notice through paper publication U/s 19(4) of the Act, the above O.A filed against you for recovery of debt of **Rs.22,93,451/-** In accordance with Sub-section (4) of the Section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions Act, 1993, you the defendants are directed as under:-

i. To show cause with in thirty days of the service of the summons to you, why relief prayed should not be granted;

ii. To disclose particulars of the assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application;

iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application pending hearing and disposal of the Application for attachment of the properties;

iv. You shall not be transferred by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest created and / or other assets and properties specified or disclosed under serial no. 3A of the Original Application without prior approval of the Tribunal;

v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.

You are also directed to file written statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, Debts Recovery Tribunal-I, On **08-04-2024 at 10-30 A.M,** failing which the Application shall be heard and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this the **04th Day of March 2024.**

**(By order of the Tribunal)**

**REGISTRAR**

**DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-1**




# సక్రమంగా కరెంటు సరఫరా అయ్యేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలి

## -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్

భద్రాచలం (ప్రభాతవార్త):

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన రైతులకు కరెంటు సమస్య లేకుండా చూసి ఫారెస్ట్ వారి సహకారంతో సక్రమంగా కరెంటు సరఫరా అయ్యేలా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, విద్యుత్ శాఖ ఏడీ, డీఈ, ఏఈ, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లతో గిరిజన రైతుల పొలాలకు సరఫరా చేసే కరెంటు సమస్య తలెత్తకుండా చూసుకోవలసిన కార్యాచరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు ఇస్తూ ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా పట్టాలు పంపిణీ



చేసిన గిరిజన రైతుల పంట పొలాలకు కరెంటు సరఫరా అనేది తప్పనిసరి అని, అందుకు సంబంధిత విద్యుత్ అధికారులు, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో తప్పనిసరిగా గిరిజన రైతుల పొలాలకు కరెంట్ సరఫరా చేయాలని, గిరిజనుల పంట పొలాలకు కరెంటు ఇవ్వడానికి ఇబ్బందులు ఉంటే విద్యుత్ శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారుల దగ్గరికి పోయి పారం ఏ, పారం బీ, కలెక్ట్ చేసి తనకు సమర్పిస్తే డిఎల్‌సి సమావేశంలో ప్రవేశపెట్టి తప్పనిసరిగా అనుమతి తీసుకొని కరెంటు ఇప్పిస్తామని అన్నారు. గిరిజన రైతులకు కరెంటు సంబంధించిన పెండింగ్ లిస్ట్ ఏమైనా ఉంటే వెంటనే తనకు ప్రతిపాదన సమర్పించాలని, సంబంధిత అధికారులు గిరిజనులకు కరెంట్ సరఫరా చేయడానికి ఎవరైనా ఇబ్బందులు సృష్టిస్తే వెంటనే తన దృష్టికి తీసుకొని రవాలని, గిరిజన రైతులకు మాత్రం పంట పొలాలకు కరెంట్ సమస్య లేకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని, ఆ దిశగా సంబంధిత అధికారులు వెంటనే పనులు ప్రారంభించి కరెంట్ సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీఓ పవర్, మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోని ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు చెల్లించాల్సిన ఏడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ హాస్పిటల్ కాంట్రాక్ట్ శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ ల్యాబ్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్ డా.రామకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. రెండు రోజుల్లో వేతనాలు చెల్లించడానికి ప్రయత్నిస్తామని డా.రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎం.బీ.నర్సా రెడ్డి, గడ్డం స్వామి, శానిటేషన్ వర్కర్స్ రమా, కృష్ణకుమారి, రమణ, మమత, వరలక్ష్మి, పెద్ద రమణ, సెక్యూరిటీ గార్డ్స్ నాగరాజు, నరేంద్ర, పేషంట్ కేర్ సుల్తాన్, నాగమణి, పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి

## -జర్నలిజం అవగాహన సదస్సులో సీనియర్ జర్నలిస్టు బాలయోగి

భద్రాచలం, ప్రభాతవార్త :



ఉన్నత విద్య చదువుతున్న డిగ్రీ విద్యార్థులు సామాజిక స్పృహను కలిగి ఉండాలని ప్రముఖ సీనియర్ పాత్రికేయులు తోటమళ్ళ బాలయోగి పిలుపు నిచ్చారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జర్నలిజంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్య విజయవంతానికి మీడియా ఎంతో దోహదపడుతుందని అన్నారు. మీడియా లేని ప్రజాస్వామ్య వ్యవస్థ కర్ణుడు లేని భారతం వంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. డిగ్రీ, పీజీ స్థాయిలో జర్నలిజం కోర్సులో ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. వీటి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించారు. వార్త సేకరణ, ప్రజెంటేషన్ తదితర అంశాలపై ఆయన అన్ని కోణాల్లో విశదీకరించారు. జర్నలిజంపై విద్యార్థుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాన్ మిల్టర్ ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు తోటమళ్ళ బాలయోగిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డీ.భద్రయ్య, తెలుగు డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు రాంబాబు, జాయ్‌కిరణ్, వీరన్న, సుధాకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు గురువారం నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని 55 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్, ఆరై నర్సింహారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, ఎం.డీ.నవాబ్, చుక్క సుధాకర్, రహీం, గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ టెండర్ ప్రక్రియ పూర్తి

భద్రాచలం (ప్రభాతవార్త):

ఐటీడీఏ భద్రాచలం ద్వారా నడపబడుతున్న గిరిజన భవనం, సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్‌ను సంవత్సరానికి టెండర్ ప్రక్రియలో వేలంపాట ద్వారా గిరిజనులకు లీజుకు ఇవ్వడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు గిరిజన భవనం, సమ్మక్క-సారక్క ఫంక్షన్ హాల్ లీజుకు తీసుకోవడానికి 11 మంది దరఖాస్తు చేసుకోగా దానికి సంబంధించిన షరతులకు లోబడి గిరిజన భవనం కానీ సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్‌గాని ముందుగా ఏ కార్యం చేసిన గిరిజనులకే ప్రాముఖ్యత ఇవ్వాలని, అలాగే ఐటీడీఏకు సంబంధించిన ప్రోగ్రామ్స్ ఏమైనా ఉంటే తప్పనిసరిగా ఐటీడీఏకే మొదటి ప్రాముఖ్యత ఇవ్వాలని, పెళ్లిళ్లు కానీ ఇతర ప్రభుత్వ సమావేశాలు గాని నిర్వహణకు ప్రోగ్రాంకి పదివేలు అద్దె చొప్పున వసూలు చేయాలని, అలాగే కరెంటు, మెయిన్టెనెన్స్ చార్జెస్ అన్ని లీజుకు తీసుకున్న వారే భరించాలని, వీటి నిర్వహణ విషయంలో ఏమైనా ఫిర్యాదులు వస్తే రద్దు చేసే అధికారం ప్రాజెక్టు అధికారికి ఉందని, గిరిజన భవనానికి సంవత్సరానికి సర్కారీ వారి పాట నాలుగు లక్షలు ప్రతిపాదించగా, దుమ్ముగూడెం మండలానికి సంబంధించిన శరత్‌బాబు 4,37,000 వేలంపాటలో దక్కించుకున్నారని, సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్‌కి సరకరి వారి పాట 2,70 ప్రతిపాదించగా భద్రాచలంకు చెందిన సాయిబాబు దొర 3,34,000కి వేలంపాటలో దక్కించుకున్న అభ్యర్థులు మూడు రోజులలో 50 శాతం పైకం కట్టాలని, ఆరు రోజులలో మొత్తం సొమ్ము చెల్లించి వారు వేలంపాటలో దక్కించుకునన భవనాలను సంవత్సరం పాటు వారి ఆధీనంలో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో నరసింహారావు, ఏపీవో పవర్ మునీర్ పాషా, మేనేజర్ ఆదినారాయణ, శ్రీనివాస్, వివిధ మండలాల నుంచి వచ్చిన టెండర్ దారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న 15 లారీలు పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామం వద్ద ఉన్న ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగా భద్రాచలం నుంచి హైద్రాబాద్‌కు తరలిస్తున్న 15 ఇసుక లారీలను ఆంధ్రప్రదేశ్ ఎటపాక పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఇసుకను తరలిస్తున్న 15 లారీలకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఎటపాక పోలీసులు లారీలను నిలిపివేశారు. దీనిపై ఎటపాక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత సంవత్సరం తూరుబాక వద్ద గోదావరి ఇసుక ర్యాంపుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కాగా .. ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల ప్రకారం ఇసుక సొసైటీ ప్రభుత్వం కేటాయించిన ఇసుకను తరలించింది. ఇంకా ర్యాంపు సమీపంలో నిల్వ ఉంచిన ఇసుక నిల్వ ఉండడంతో అట్టి ఇసుకకు ఎటువంటి అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా కొందరు ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.



# ఘనంగా విమోచన ఉజ్జీవ సభలు ప్రారంభం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీలోని విమోచన ప్రేయర్ మినిస్ట్రిస్ ప్రార్థన మందిరంలో విమోచన ఉజ్జీవ మహాసభలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. గుంటూరు మనోనేత్రాలు మినిస్ట్రిస్ పాస్టర్ కే.యోహాన్ వాక్యోపదేశం చేశారు. పరిశుద్ధత కలిగిన హృదయాలలో మాత్రమే దేవుడు నివసిస్తాడని పేర్కొన్నారు. విమోచన ప్రేయర్ మినిస్ట్రీస్ రెవ.డా.ప్రకాష్‌రావు, సువార్తికులు పాల్గొన్నారు. రెండు రోజులు ఈ సభలు జరుగనున్నాయి.

# సాయినాధుని మందిరంలో నిర్వహించే అన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీసాయిబాబా వారి మందిరంలోని గురువారం బాబా వారికి ఉదయం అభిషేకం, అర్చనలు జరిపారు. స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతిపాడారు. అమెరికాలో ఉంటున్న దేవగుప్తపు వెంకట ఫణిందర్ తన తండ్రి సీతారామకృష్ణ జన్మదిన సందర్భంగా సందర్భంగా వారి సోదరుడు ద్వారా రూ.40వేల విరాళంను ఆలయ కోశాధికారి కుంచాల రమేష్‌కు అందజేశారు. విరాళం అందజేసిన దాతలను శాలువాతో సత్కరించి బాబా మెమోంటోను బహూకరించారు. గురువారం నిర్వహించిన అన్నదానంసుమారు 1000 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా సరోజిని వృద్ధాశ్రమంలోని వందమందికి భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## -రేగుబల్లిలో అలుముకున్న విషాదఛాయలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన రాయపూడి కళ్యాణ్ (28) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు కళ్యాణ్ ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా భద్రాచలం నుంచి లక్ష్మీనగరం టీఎస్04ఈహెచ్0953 అనే నెంబర్ గల కారు ఎదురుగా వచ్చి ఢీ కొట్టడంతో కళ్యాణ్‌కు తీవ్ర గాయాలు అయ్యి తీవ్ర రక్తస్రావం అయ్యింది. దీంతో అక్కడికక్కడే కళ్యాణ్ మృతిచెందాడు. మృతుడు కళ్యాణ్ తండ్రి రాయపూడి ఏసురత్నం మండలంలోని ప్రముఖ రాజకీయ నాయకుడు. ఇదిలా ఉండగా తమ కళ్ళముందే నిత్యం తిరుగుతూ ఉండే కళ్యాణ్ మృతి చెందడంతో రేగుబల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు తండ్రి ఏసు రత్నం ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కారు డ్రైవర్ గోసుల రామకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మధిర పట్టణంలో దొంగల హల్‌చల్- బెంబేలెత్తిపోతున్న ప్రజలు

**రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని ప్రజల డిమాండ్**

మధిరరూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
మధిర పట్టణంలో బుధవారం అర్థరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. పట్టణంలోని రెండుచోట్ల దొంగలు పడి బంగారం, నగదు ఎత్తుకెళ్లడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మధిరలోని టీచర్స్ కాలనీలో మహేష్‌నాయకర్ ఇంట్లో గుర్తుతెలియని దొంగలు చొరబడి 8తులాల బంగారంతోపాటు రూ.లక్ష నగదును ఎత్తుకెళ్లారు. మహేష్ తన కుటుంబంతో కలిసి ఎదురుగా ఉన్న ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున సొంతింటికి వచ్చి చూసేసరికి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా ఉండటంతో దొంగతనం జరిగిందని గుర్తించాడు. ఈ సంఘటన గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. టౌన్ ఎస్ఐ సంధ్య తమ సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులు ఇచ్చిన



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉంటే మధిరలోని అంబేద్కర్ సెంటర్లోని ఓ మెడికల్‌షాపులో దొంగలు చొరబడి రూ.80వేలను ఎత్తుకెళ్లాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సంధ్య సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పట్టణంలో ఒకేరోజు రెండు చోట్ల



దొంగతనాలు జరగడంతో స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రాత్రుల సమయాల్లో పోలీసులు తూతూమంత్రంగా పెట్రోలింగ్ చేసున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి రాత్రి వేళల్లో గస్తీని పెంచి దొంగతనాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పది విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



మధిరరూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
మండలంలోని సిరిపురం పభ్రుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పూర్వవిద్యార్థులు గుజ్జు వెంకటేశ్వరరావు, కనకపూడి భాస్కర్, కనకపూడి ప్రభాకర్, ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్యల సహకారంతో పరీక్షా సామగ్రిని గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ ఎందరో విద్యార్థులకు చేయూతనిస్తున్న మంచి మానవతావాది, కవి పుల్లఖండం చంద్రశేఖర్ అని కొనియాడారు.

## పది విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



ఎర్రుపాలెం, మార్చి 14, ప్రభాతవార్త:
వెంకటాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు కర్నాటి సుధాకర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో సమకూర్చిన పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, కంబాక్సులను గురువారం పంపిణీ చేశారు. దాతలు అందించిన సహకారంతో విద్యార్థులు పదోతరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దోమందుల సామేలు, సొసైటీ అధ్యక్షుడు వెన్నపూస కృష్ణారెడ్డి, నాయకులు కర్నాటి సుధాకర్‌రెడ్డి, మేకల రమేష్, బొగ్గుల సత్యనారాయణరెడ్డి, బూసుపల్లి బూసిరెడ్డి, బూసుపల్లి కృష్ణారెడ్డి, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులకు సన్మానం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
నర్సరీ నుంచి 10వ తరగతి వరకు విద్యాబుద్దలు నేర్పిన ఉపాధ్యాయులను 10వ తరగతి విద్యార్థులు జ్ఞాపికలను, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని ఇందిరానర్ బ్రాంచి మార్గదర్శిని పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు తమకు నేర్పిన విద్యా బుద్దులతో మంచి క్రమశిక్షణ, జీవితంలో సమాజంలో ఎలా నడుచు కోవాలో అనే అంశాలను చదువుతోపాటు నేర్పించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 10పరీక్షల పేరుతో పాఠశాల విడిచి వెళ్లాలంటే బాధగా ఉందని కన్నీళ్లను చెమర్చారు. పాఠశాల డైరెక్టర్ యాదగిరి రాం బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా తమ బాధ్యతను నిర్వర్తించామని విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ సన్మానించడం సంతోషకర మన్నారు. నేటి సమాజంలో పాఠశాల ఎప్పుడైపోతుందో ఎప్పుడు బయటకు వెళ్లాలో అంటూ ఆలోచించే రోజుల్లో పాఠశాలలో నర్సరీ నుంచి 10వ తరగతి విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించడం మార్గదర్శిని విద్యార్థులకే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఒభళ్లోజు వెంకన్న, కె.శ్రీనివాస్‌రావు, కోటేశ్వర్‌రావు, గోపి, సతీశ్, వీరన్న పాల్గొన్నారు.

## మండల ఈజీపీఏ నూతన కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం, మార్చి 14, ప్రభాతవార్త:
టీజీపీఏ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ కమిటీలను జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేశారు. గురువారం ఎర్రుపాలెం మండల టీజీపీఏ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గూడేటి బాబూరావు,





ఇనపనూరి రవికుమార్, మండల కోశాధికారిగా నంద్రు రాజారావు, వైస్‌ప్రెసిడెంట్‌గా జ్వాలా సురేష్, ఐ.కల్యాణి, జాయింట్ సెక్రటరీగా సంగెపు అనిల్‌కుమార్, వాడపల్లి మౌనిక, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సగ్గుర్తి మోహన్‌రావు, అధికార ప్రతినిధిగా సగ్గుర్తి ముత్యాలరావు, సెక్రటరీగా నంద్రు వెంకటరత్నంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట లోకేష్, జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు

*- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి*



కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 14 - ప్రభాతవార్త:
రాష్ట్రంలోని ప్రరభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో సమీక్షించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతీ ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏరాపటు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకలం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర టైలరింగ్ ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ ప్లేస్ చేయాలని, సకాలంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందే విధంగా అవసరమైన సహకారం మహిళా సంఘాలకు అందించాలన్నారు. ప్రతీ వారం ఏకరూప దుస్తులు కుట్టు పురోగతిని పరిశీలించాలని, ప్రతీ విద్యార్థి సైజులను పక్కాగా తెలుసుకొని దానికి అనుగుణంగా ఏక రూప దుస్తులు కుట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం కల్పించవద్దని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డీఈవో వెంకటేశ్వరచారీ, డీఆర్‌డీవో విద్యాచందన, సీపీవో శ్రీనివాసరావు, మైనింగ్ అదికారి జైసింగ్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర పాల్గొన్నారు.




**మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ**

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



బోనకల్, మార్చి 14, ప్రభాతవార్త
సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మాలతీ దాస్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదో తరగతి ఒక మైలురాయి వంటిదని, ఇది దాటితేనే నాలుగు రోడ్ల కూడలిలా అన్ని రకాల అవకాశాలు కనిపిస్తాయన్నారు. అలాంటి అవకాశాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థానం చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, ఊరుకి మంచిపేరు తీసుకు రావాలన్నారు. బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం చాలా చక్కని కార్యక్రమన్నారు. ఈ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు చక్కగా చదివి సిద్ధం కావాలని తెలిపారు. సన్‌రైజ్ సంస్థ ద్వారా పరీక్ష రాయడానికి అవసరమైన సామాగ్రి అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



మధిరరూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఖాజీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, కరీముల్లా, ఎండీ ఫయాల్, కమాల్, బిట్రా ఉద్దండయ్య పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



మధిరరూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ ఛైర్‌పర్సన్ మొండితోక లత, ఎంపీపీ మెండెం లలిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో షఫీ ఉల్లా, కౌన్సిలర్లు యర్రగుంట లక్ష్మీ, మునుగోటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకుడు మొండితోక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**చంద్రుగొండ, మార్చి 14 - (ప్రభాతవార్త):** యాదవ కులస్తులకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ప్రధాన సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి యాదవసంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చెవుల చందర్‌రావు, కేశబోయిన నర్సింహారావు, బుంగా శ్రీనివాసరావు, మచ్చా కుమార్, చంటి పాల్గొన్నారు.

## సీఎంని కలిసిన దయాకర్‌రావు



**చంద్రుగొండ, మార్చి 14 - (ప్రభాతవార్త):** ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కొదుమూరి దయాకర్‌రావు గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. సీఎం స్వగృహంలో రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటు ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

## ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి



**చంద్రుగొండ, మార్చి 14 - (ప్రభాతవార్త):** మండల కేంద్రం చంద్రుగొండలోని జాతీయ రహదారిపై ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. రెండేళ్ల కాలంలో పదుల సంఖ్యలోనే ఇక్కడ ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, ఆపార్టీ మండల నాయకులు రామదుగు వెంకటాచారీ విమర్శించారు. ఇటీవల వరుసగా జరిగిన ప్రమాదాలను ఆయన గుర్తు చేశారు. జాతీయ రహదారిపై కనీసం సూచికబోర్డులు లేవన్నారు. సత్వర చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఆందోళనలో పెద్దిని వేణు, రాయి రాజా, విప్పర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీపీఎం ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ వర్థంతి



**చంద్రుగొండ, మార్చి 14 - (ప్రభాతవార్త):** మండల కేంద్రం చంద్రుగొండలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో కారల్ మార్క్స్ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటం ఎదుట విప్లవ నివాళులు అర్పించారు. మార్క్స్ జీవన విధానం నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిని వేణు, వెంకటాచారీ, విప్పర్ల వెంకటేశ్వర్లు, రాయి రాజా, అబ్దుల్ రెహమాన్, రాజా, కాంతారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భవిత పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 14 - (ప్రభాతవార్త):** జిల్లా వ్యాప్తంగా ఉన్న భవిత పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని టీపీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఇందిరానగర్‌కాలనీలో ఉన్న భవిత పాఠశాలకు ఆట వస్తువులను అందించారు. పాఠశాలలో జరుగుతున్న ఫిజియోథెరఫీ కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి, ఉపాధ్యాయులకు వీటిని అందించారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ... దివ్యాంగులకు సేవ చేస్తే దైవ సేవతో సమానమని, జిల్లా వ్యాప్తంగా ఉన్న భవిత పాఠశాలలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వారి మానసిక అభివృద్ధికి తోడ్పడే ఆట వస్తువులు సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీజేఏసీ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, చాందనపాషా, శైలజ, భవిత టీచర్ జానకీ, స్వప్న, రూతమ్మ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ షాపుల కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 14 - (ప్రభాతవార్త):** మండలంలోని సంజయ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో నూతనంగా నిర్మించబోయే 21 షాపుల కాంప్లెక్స్‌కు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక చిరువ్యాపారులు, మెకానిక్‌లు అభ్యర్థన మేరకు 21 షాపులను 25 షాపులుగా పెంచాలని, వాటిని నమ్ముకొని ప్రస్తుతం ఉపాధి పొందుతున్న వారికే కేటాయించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొర్రేడువాగుపై నూతన కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరలో పని ప్రారంభం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఎంపీటీసీ బదావత్ గోవిందు, పూనెం శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, పెద్దబాబు, తూము చౌదరి, గెద్దాడ నగేష్, గుత్తుల శ్రీనివాస్, హేమంత్, తాటి బాలకృష్ణ, తేజావత్ భద్రు, హమాలీ కారఖ్మకులు పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్ ప్రజావేదిక నిర్వహణ





**చుంచుపల్లి, మార్చి 14 - (ప్రభాతవార్త):** 2022-23 ఆర్థిక సంవత్సరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి చుంచుపల్లి మండల పరిధిలో గల 18గ్రామ పంచాయతీలలో గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు పరిశీలన, గ్రామసభల నిర్వహణ అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం పంచాయతీల వారీగా జరిగిన పనుల వివరాలను, అభ్యంతరాలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో అదనపు పీడీ రవి, ఎంపీపీ బదావత్ శాంతి, అంబుడ్స్ మెన్ ప్రకాష్, విజిలెన్స్ మేనేజర్ అనూష, విజిలెన్స్ అధికారి రమణారావు, క్వాలిటీ కంట్రోల్ అధికారి అనీల్, ఎస్ఆర్‌పీ నర్సయ్య, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఏపీవో రఘుపతి, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.




కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, జూలూరుపాడు

## కన్వీన్స్ డ్రైవర్లకు పాత పద్ధతిలోనే బిల్లులు ఇవ్వాలి



**కొత్తగూడెం, మార్చి 14 - (ప్రభాతవార్త):** కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం డ్రైవర్ల విభాగం ఇంచార్జి బాసబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో జీకేవోసీ యాక్టింగ్ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. కన్వీన్స్ వెహికిల్ అన్నింటికీ పాత పద్ధతిలోనే బిల్లులు అవ్వాలని, కొత్తగా యాజమాన్యం బ్యాంకు మేనేజర్ సంతకం పెట్టినటువంటివి స్టేట్‌మెంట్ తీసుకొని వస్తే ఇల్లులు చేస్తామనడం అన్యాయమని, అంతకుముందు ఏదైనా ఫోన్‌పే స్లిప్ కానీ, యోనో యాప్ సేఫ్‌లో కానీ ఏటీఎం స్లిప్ ద్వారా కానీ డ్రైవర్ తీసుకొచ్చి వాటి మీద సంతకంచేసి స్టాంప్ చేసిన తర్వాత ఎలాగైతే బిల్లులు అయ్యేటివో అలాగే బిల్లులు చేయాలని కోరారు. దీనిపై మేనేజర్ స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్బర్, మహేష్, చలపతి, రఘురాం, రమేష్, శంకర్, రామకృష్ణ, నరేష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మోడీ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



**కొత్తగూడెం, మార్చి 14 - (ప్రభాతవార్త):** కేంద్రం నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతాంగ నల్ల చట్టాలను కార్మిక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ కొత్తగూడెంలోని మెయిన్ సెంటర్‌లో ప్రదర్శన నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు భట్టు ప్రసాద్ అధ్యక్షత వహించగా న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు అవునూరి మధు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రైతులు అనేక సంవత్సరాల పాటు ఢిల్లీని ముట్టడి చేసి సంవత్సరాల పాటు నిరసన కార్యక్రమం తెలియజేస్తే తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న మోడీ ప్రభుత్వం ఇప్పుడు మరలా తెరపైకి తీసుకురావడంతో రైతాంగ ఉద్యమాలు దేశవ్యాప్తంగా తీవ్రతరమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరరావు, గౌని నాగేశ్వరరావు, ఎస్‌కే ఉమర్, సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, నరాటి వెంకటేశ్వర్లు, జక్కుల రాంబాబు, రంగయ్య, స్వర్ణపాక నాగేశ్వరరావు, కల్తీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శాశ్వత మార్కెట్ యార్డును నిర్మించాలి

**జూలూరుపాడు, మార్చి 14 - (ప్రభాతవార్త):** జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మార్కెట్ యార్డు నందు ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ వైరా కార్యదర్శి మంకెన కృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గత పది సంవత్సరాల నుంచి మార్కెట్ యార్డు లేక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని, జిల్లాల విభజన నేపధ్యంలో జూలూరుపాడు మండల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉండటం వల్ల ఇక్కడ వస్తున్న ఆదాయం రెండు కోట్ల రూపాయలు ఖమ్మం జిల్లాకు ఆదాయం వస్తుందని, శాశ్వత మార్కెట్ యార్డు లేకపోవడం వల్ల కార్మికులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారని, భోజనం చేయడానికి షెడ్లు లేక కార్మికులు ఎండలో కూర్చొని అవస్థలు పడుతున్నారని వెంటనే మార్కెట్ యార్డును నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ చాంద్‌పాషా, కొప్పుల జాను, గుత్తం భాస్కర్, వీరసేత్వామి, మంద నరసింహారావు, నాగులమీరా, వెంకటేశ్వర్లు, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

## సకల సదుపాయాలతో షాపింగ్ నిర్మాణాలు చేపట్టాలి
### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



*కొత్తగూడెం, మార్చి 14 - ప్రభాతవార్త:*

సకల సదుపాయాలతో వ్యాపారయోగ్యంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు సూచించారు. లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రూ.184 లక్షల వ్యయంతో నిర్మించనున్న 21 షాపుల నిర్మాణానికి గురువారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాతానకలిక షెడ్డులో వ్యాపారాలు చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో పక్కా నిర్మాణాలకు రూ.184 లక్షలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నామని, త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి వ్యాపారులకు అప్పగించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఇక్కడ సుధీర్ఘకాలంగా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుందని ఈ సమయంలో వ్యాపారులు అపోహపడొద్దని సూచించారు. ఈకార్యక్రమంలో సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరస్వామి, గెద్దాడు నగేష్, ఎంపీటీసీ నూనావత్ గోవిందు, పాల్గొన్నారు.

## వెనుకబడ్డ కులాలకు కార్పోరేషన్లు ప్రకటించడం అభినందనీయం

*కొత్తగూడెం, మార్చి 14 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినేట్ సమావేశం ద్వారా కార్పోరేషన్లు ప్రకటించినందుకు బొమ్మెర శ్రీనివాస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సగం భూభాగం వెనుకబడనడ ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధిలో అధికారంలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు ప్రజాపాలన ప్రభుత్వంలో ఎస్సీ కార్పోరేషన్ నామినేట్ పదవులకు ప్రాధాన్యత కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు విజ్ఞపినత చేశారు. స్థానిక గౌతంనగర్‌లోని షెడ్యూల్‌నడ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్దించి ఏడున్నర దశాబ్దాలు గడిచిన భారత రాజ్యాంగ పరమైన పదవులు, పథకాలు రాష్ట్రంలో సగ భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలు అభివృద్దిని నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వంలో అభివృద్ధిలో వెనుకబడ్డ, అధికారంలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు అభివృద్ధిలో ప్రాధాన్యత అధికారంలోకి ప్రాధాన్యత కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు.

## జీఎంను కలిసిన ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ



*కొత్తగూడెం, మార్చి 14 - ప్రభాతవార్త:*

ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజు, ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు ఆల్బర్ట్ సమక్షంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీఎం శాలెంరాజు ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ఏరియాలో సేఫ్టీతో కూడిన ప్రొడక్షన్ రావడానికి కృషి చేయాలని ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు.

## మానవాళికి దిక్సూచి కార్ల్‌మార్క్స్

*కొత్తగూడెం, మార్చి 14 - ప్రభాతవార్త:*

మానవాళికి దిక్సూచిగా నిలిచిన కార్ల్‌మార్క్స్ వర్ధంతి సందర్భంగా మంచికంటి భవన్‌లో మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి ఘంనగా నివాళులర్పించారు. వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్‌లు మాట్లాడుతూ... దోపిడీ వ్యవస్థను రూపుమాపడానికి, పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ దాస్ కాపిటల్ అనే గ్రంథాన్ని రచించి దోపిడీకి వ్యతిరేకతను కార్మిక వర్గం ఐకనయంగా ముందుకు సాగాలని, అందరూ సమానంగా ఉండే సోషలిస్టు వ్యవస్థ తీసుకురావాలని మానవాళికే ఒక పాఠాన్ని నేర్పిన మహానుభావుడు కార్ల్‌మార్క్స్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, జునుమాల నగేష్, రాజారావు, కూరపాటి సమ్మయ్య, సలీం, భద్రం, సుబ్బారావు, రమేష్‌లు పాల్గొన్నారు.

## రాతిచెరువు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



*పాల్వంచ, మార్చి 14 - ప్రభాతవార్త:*

పట్టణ పరిధిలోని రాతిచెరువు బఫర్ జోన్‌లో చెరువు స్థలాన్ని కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... అనుమతులు లేని నిర్మాణాలు చేపడుతున్నా చోద్యం చూస్తునర్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షల రూపాయలు చేతులు మారడం వల్లనే రెండు శాఖలకు సంబంధించిన అధికారులు మౌనంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు యధేచ్ఛగా కబ్జాలకు గురవుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సాయి, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, జెట్టి ఆనందరావు, రంజిత్ పాల్గొన్నారు.

## కేవీకే ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ



*చుంచుపల్లి, మార్చి 14 - ప్రభాతవార్త:*

కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం ఆధ్వర్యంలో మండలంలోని చుంచుపల్లితండాలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో కేవీకే కో ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనారాయణమ్మ పాల్గొని వేరుశనగ పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు సకాలంలో చేపడితే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ రాయల శ్రీనివాస్ మాట్లాడుతూ... వేరుశనగలో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్దతులను రైతులకు వివరించారు. క్షేత్ర దినోత్సవంలో భాగంగా రైతులు తాము సాగు చేస్తున్న వేరుశనగ పంట వివరాలను, అవలంభిస్తున్న పద్దతులను తోటి రైతులకు వివరించారు. కేవీకే శాస్త్రవేత్తలు నవీన్, శివ, మండల వ్యవసాయ అధికారి రాజేశ్వరి, ఏఈవో మమత పాల్గొన్నారు.

## స్వార్ధ ప్రయోజనాల కోసమే పార్టీ మారుతున్నారు



*పాల్వంచ అర్బన్, మార్చి 14 - ప్రభాతవార్త:*

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వారి స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీ మారి పార్టీ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని వెళ్లి మరలా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గద్దల రమేష్, కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని అసత్య ప్రచారం చేసుకుంటూ పదవులు ఉన్నాయని ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ నాయకులు అన్నారు. పార్టీలు మారిన వారికి పదవులు ఎలా ఉంటాయని, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి తెలియజేశారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేరసిన విలేఖరుల సమావేశంలో పాల్వచం పట్టణ, మండల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండం వెంకన్న, కిసాన్ సెల్ అద్యక్షుడు మెంటం రాము, భట్టు మురళి నాయక్, రాహుఫ్, అరిగే గోపీకృష్ణ, మధు, భూక్యా గిరిప్రసాద్, భూక్యా రాములు నాయక్, బాలు నాయక్, బట్టు ప్రవీణ్, తెల్లం మల్లేష్, రాంబాబు, జల్లారపు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## కేటీపీఎస్ క్రికెట్ క్రీడాకారులను సన్మానించిన సీఈ



*పాల్వంచ, మార్చి 14 - ప్రభాతవార్త:*

ఇటీవల భూపాలపల్లి కేటీపీపీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన టీఎస్ జెన్కో స్టేట్ ఇంటర్ ప్రాజెక్ట్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో కేటీపీఎస్ 5,6 దశల జట్టు క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చారు. ఈ క్రీడల్లో ప్రథమ బహుమతి సాధించిన 5,6 దశల జట్టును, క్యాప్టెన్ ఏడీఈ వీరస్వామిని, క్రీడాకారులను సీఈ ప్రభాకర్‌రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వమోవీర్, వీరస్వామి, రాజు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



*పాల్వంచ అర్బన్, మార్చి 14 - ప్రభాతవార్త:*

అఖిలభారత కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీని దేశ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గాంధీ కుటుంబమే దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై అవిశ్రాంతంగా ప్రచారం చేయాలన్నారు. వర్గ విబేధాలకు తావివ్వకుండా రాహుల్ గాంధీని ప్రధానిని చేసే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో సఫలీకృతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, కొండం వెంకన్న, ఎల్‌డీఎం బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, భట్టు మురళి, భూక్యా గిరిప్రసాద్, మధు, చాంద్‌పాషా, మెంటం రాము, భూక్యా రాములు, కీసర రాంమూర్తి, డిష్ నాగేశ్వరరావు, ముత్యాల మంగయ్య, స్వాతిరెడ్డి, శ్రీలతారెడ్డిలు పాల్గొన్నారు.

## మానవశ్రమకు విలువను చేకూర్చిన కార్ల్‌మార్క్స్



*కొత్తగూడెం, మార్చి 14 - ప్రభాతవార్త:*

మానవుని శ్రమకు విలువను చేకూర్చిన మహనీయుడు కార్ల్‌మార్క్స్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, దళితహక్కుల పోరాట సేమితి జిల్లా అధ్యక్షుడు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. మార్క్స్ 141 వర్ధంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్‌లో గురువారం మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మానవ శ్రమకు విలువలేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, కొచ్చెర్ల జోసెఫ్, రాధారపు లింగేష్, సోమయ్య, కారం రమేష్, మసూద్ పాల్గొన్నారు.

# నేటి నుండి ఒంటిపూట బడులు

**ఉదయం 8 నుంచి 12.30వరకు**

**ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి**

**ఏప్రిల్ 23 పాఠశాలల చివరి తేది**

**విద్యాశాఖ కమిషనర్ దేవసేనా ఆదేశాలు**



రఘునాథపాలెం, మార్చి 14, ప్రభాతవార్త:- రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ దేవసేన ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రైవేట్ విద్యాలయాల్లో నేటి నుండి ఒంటి పూట బడులకు శ్రీకారం చుడుతూ తక్షణమే అమలు చేయాలని గురువారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అన్ని పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30వరకు తరగతి బోధన అనంతరం పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులను ఇంటికి పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.ప్రభుత్వ పాఠశాలల తో పాటు ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఈ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎవరైనా బాధ్యతారాహిత్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పిల్లలు ముగించిన అనంతరం ఇంటికి పంపించే విధంగా ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు చొరవ తీసుకోవాల్సిన అవశ్యకతను ఉత్తర్వులో పొందుపర్చారు.ప్రతి ఏటా మార్చిలో నిర్వహించే ఒంటి పూట బడులు మండు టెండలు సైతం దృష్టిలో పెట్టుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకుండా ఆయా పాఠశాల యాజమాన్యాలు పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు సలహాలు ఇవ్వారు.ఈ నెల 18వ తేది నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపధ్యంలో పరీక్షా కేంద్రాలను గుర్తించిన పాఠశాలలను మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొనబడి ఉంది.23,24 విద్యా సంవత్సరం వచ్చే ఏప్రిల్ 23 తేది పాఠశాల చివరి పనిదినంగా విద్యాశాఖ నిర్వహించింది. అప్పటి వరకు ఒంటి పూట బడులు నిర్వహించిన తర్వాత అన్ని పాఠశాల యాజమాన్యాలు అట్టి సమాచారాన్ని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ దేవసేన తనకు పంపాలని ఆదేశించారు.



## నిరుపేదలకు వరం కళ్యాణలక్ష్మి

రఘునాథపాలెం, మార్చి14, ప్రభాతవార్త:- రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం గొర్రె రాధా కొత్తపల్లి వెంకటలక్ష్మికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ ఉద్దేశించి వ్యక్తులు మాట్లాడుతూ నిరుపేదలకు వరం కళ్యాణలక్ష్మి /షాదిముబారక్ పథకాలని పేర్కొన్నారు. రఘునాథపాలెం మండలం ఎంపిపి గౌరి, ఎమ్మార్వో నూతన ప్రాన్సెస్, సొసైటీ చైర్మన్ తాత రఘురాం, మండల నాయకులు మలిదు, జగన్, ఎండవల్లి సత్యం, దీర్లాల వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌గౌడ్, నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, మాజీ సర్పంచ్ మేళ్ల చెరువు రాంప్రసాద్, అమరం అప్పారావు, భద్రయ్య పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



రఘునాథపాలెం,మార్చి 14, ప్రభాతవార్త: రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.15లక్షలు నిధులు మంజూరు కావడంతో అట్టి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఈ గ్రామంలో ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకొని రహదారులకు మహర్దశ పట్టడంతో ఎట్టకేలకు విడుదలైన నిధులతో పనులకు శ్రీకారం చుట్టారు.మండల కాంగ్రెస్ కమిటి ఆర్గనైజర్ మాజీ సర్పంచ్ వాంకుడోత్ విద్యాదీపక్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు భూక్య భద్రునాయక్ దంతబోయిన శ్రీను,భూక్య బద్రునాయక్, భూక్య లింగానాయక్, షేక్ లాల్ జానీ రసూల్ మీరా, గుండేటి నాగేశ్వరరావు, హరిదాస్ నాయక్,ఉపేందర్, హరినాధ్ బాబు తదితరులు మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిభను వెలికి తీయాలి

రఘునాథపాలెం, మార్చి14, ప్రభాతవార్త:- 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభను వెలికి తీయాలని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య కోరారు.గురువారం ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ట్రస్ట్ తరుపున పరీక్ష



సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజ, పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**- ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రణాళిక**

**- అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, మార్చి 14 - ప్రభాతవార్త: ప్రతీ గ్రామానికి మౌలిక వసతులు కల్పించి ఆదర్శంతమైన గ్రామాలుగా తీరిచదిద్దుతానని, అందుకు అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.



మండలంలోని సుజాతనగర్, నిమ్మలగూడెం, కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, నాయకులగూడెం, రాఘవాపురం, దేగల మడుగు, సీతంపేట బంజర తదితర గ్రామ పంచాయతీల పరిధిలో నిర్మాణానికి రూ.118.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధినద పనులకు గురువారం కూనంనేని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖల మంత్రులకు, అధికారులకు నివేదిక అందించామనానరు. ప్రతీ గ్రామానికి రహదారి సౌకర్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటిరి సరఫరా, విద్యుత్ సౌకర్యం ఉండేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం నుంచి విడుదలవుతున్న నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపిస్తే ఉపేక్షించేది లేదని, పదికాలాల పాటు నిలిచిఉండేలా నిర్మాణాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్‌పాషా, తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, డీఈ సత్యనారాయణ, ఆర్ఐ బాబు, ఏఈ మల్లికార్జున్, ఎంపీవో ఖాన్, ఏఈ శివలాల్, ఎంపీటీసీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యకాలేజీలో పనిచేసేందుకు నేడు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 14 - ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశాల మేరకు కొత్తగూడెంలోని ప్రభుత్వ వైద్య కాలేజీలో కాంట్రాక్టు ప్రాతిపదికన, గౌరవ వేతనం ప్రాతిపదికన (119) వివిధ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వ వైద్యకాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు నోటిఫికేషన్ విడుదల చేశారు. కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశాల మేరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూను ప్రభుత్వ వైద్యకాలేజీ నుంచి ఐడీవోసీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌కు మారనచడం జరిగిందని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి ఐడీవోసీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 15వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

## పెద్దమ్మగుడి హుండీ ఆదాయం లెక్కింపు

**- రూ.25.44 లక్షల ఆదాయం**

పాల్వంచ రూరల్, మార్చి 14 - ప్రభాతవార్త: మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. భక్తులు 85 రోజులకు సమర్పించిన



కానుకలను లెక్కిం చారు. మొత్తం రూ.25,44,968 వచ్చినట్లు ఆలయ ఈవో రజిని కుమారి తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన ఈవోతో పాటు కొత్త గూ డెం డివిజనల్ పరిశీలకులు పి.భేల్‌సింగ్, కరూర్ వైశ్యా బానయంకు మేనే జర్, సిబ్బంది, రూరల్ పోలీసులు పాల్గొన్నారు. అదే విధంగా అమ్మ వారి కి సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం అందించారు.

## ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మార్చి 14 - ప్రభాతవార్త:



జిల్లా ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో పనిచేస్తూ గత ఏడాది అక్టోబర్ నెలలో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్‌కుమార్ కుటుంబానికి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన చేతుల మీదుగా రూ.8.60 లక్షల చెక్కును అందించారు. ఈ నగదులో భద్రతా ఎక్స్‌గ్రేషియా రూ.8 లక్షలు, కార్పస్ ఫండ్ రూ.50 వేలు, విడో ఫండ్ రూ.10 వేలు ను కలిపి మొత్తం రూ.8.60 లక్షల చెక్కును అందించారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌శాఖ తరపున ఎలాంటి అవసరమున్నా వెంటనే తమను సంప్రదించాలని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ తమ ఆరోగ్యాల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా సూచించారు. మరణించిన పోలీసుల, కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,జిల్లాపోలీస్‌కార్యాలయజూనియర్‌అసిస్టెంట్ మధు, పాల్గొన్నారు

## హెచ్ఐవి బాధితులపై వివక్షత చూపించకూడదు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: వైఆర్జి కేర్ లింక్ వర్కర్ స్కీం వారి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలం సారపాక రైతు వేదిక నందు వివో ఎస్‌హెచ్‌జి మహిళలు, అంగన్వాడీ టీచర్స్, యువతకి హెచ్ఐవీ ఎయిడ్స్‌పై స్టిగ్మా రిడక్షన్ మీటింగ్ నిర్వహించారు. జోనల్ సూపర్వైజర్ శివకుమార్ మాట్లాడుతూ.. హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులపై ఎవరు చులకన వివక్షత చూపించకూడదని తెలిపారు. హెచ్ఐవి కేవలం నాలుగు మార్గాల ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని, అవి అసురక్షిత లైంగిక సంబంధాలు, కలుషిత రక్త మార్పిడి ద్వారా, కలుషిత సిరంజిలు సూదుల ద్వారా, హెచ్ఐవి సోకిన గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు. ఈ నాలుగు విధాలుగా మాత్రమే వ్యాపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రమీల, ఏపీడీపీఓ రేవతి, సుచిత్ర, మండల కోఆర్డినేటర్ అనిల్, వైఆర్జికేర్ లింక్ వర్కర్స్ జరీనా, రాణి, దేవి, వరలక్ష్మి తదితర ఎన్జీవోల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రపంచ పీడిత ప్రజల విముక్తి సిద్ధాంత కర్త కా.కారల్ మార్క్స్

**రాజ్యాంగాన్ని మార్చడం కోసమే 400సీట్లకు బిజేపి ప్రయత్నం**

**సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి**

కార్పొరేషన్, మార్చి14, ప్రభాతవార్త:

శ్రమకు తగ్గ ఫలితం చెల్లించకుండానే అదనపు విలువలను కొల్లగొట్టడం ద్వారా పెట్టుబడి ఎలా లాబపడుతుందో కారల్‌మార్క్ బట్టబయలు చేశారనీ, వర్గపోరాట సిద్ధాంతాన్ని స్వీకరించి కార్మిక వర్గం సోషలిజాన్ని సాధించుకోవడానికి నిర్వహించాల్సిన చారిత్రక పాత్రను కమ్యూనిస్టులకి కార్మిక వర్గానికి ఉందని సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. కార్ల్‌మార్క్స్ 141వ వర్ధంతి సందర్భగా రామనర్సయ్య



విజ్ఞానకేంద్రంలో మార్క్స్ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచంలో ఉద్భవించిన గొప్ప ఆలోచనా పరులలో ప్రముఖులుగా కార్ల్‌మార్క్స్‌ని నేటికి పరితపిస్తూనే ఉన్నారనీ, మార్క్స్ రచనలు ఆయన కాలానికే పరిమితమైనవి కాదనీ, ఇప్పటికీ అవి గొప్ప ఆసక్తిని చర్చను లేవనెత్తివిగా ఉన్నాయి. 2008లో బ్యాంకు స్టాక్ మార్కెట్లు ప్రపంచ వ్యాప్తగా కుప్పకూలిపోయి ప్రపంచ ఆర్తిక సంక్షోభం తలెత్తిన సందర్భంలో రుజువైంది. మార్క్సిస్టు సిద్ధాంత వ్యతిరేకులు కూడా పెట్టుబడి గ్రంధాన్ని చదివి సంక్షోభ కారణాలనునాడు అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచంలో అణిచివేయబడుతున్న వర్గాలకు మార్క్సిజం ఒక విజ్ఞానశాస్త్రం. అది ఆర్థికంగా సామాజికంగా అణిచివేతకు, దోపిడికి గురిచేయబడుతున్న సమూహాల కార్యచరణకు మార్గదర్శి అని అన్నారు. మోడీ రాజ్యాంగాన్ని మార్చేందుకు 400సీట్లు కావాలని బాహాటంగా ప్రకటిస్తున్నాడని రాజ్యాంగంలో లౌకక పదాన్ని తీసేస్తామని దాచుకోకుండా మాట్లాడుతున్నారని దీని విషయంలో దేశంలో ఉన్న ప్రజలందరు అర్ధం చేసుకొని దేశానికి ఉన్న ఫాసిస్టు ప్రమాదం నుండి బయటపడేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేశ్వర్లు, సివై పుల్లయ్య, జి. రామయ్య, ఆవుల ఆశోక్ నాగేశ్వరరావు, వెంకయ్య, అర్జున్‌రావు, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరరావు, శిరోమణి ఝాన్సీలాల్మియా శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఉండాలి

ఖమ్మం కల్చరల్, మార్చి14, ప్రభాతవార్త:-

జాతీయ సేవా పథకం విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఉండాలని, వివిధ సామాజిక పరిణామాలను అధ్యయనం చేయాలని అడ్వకేట్ వినియోగదారుల చట్ట నిపుణులు రాయల కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ఎస్. అర్. బి. జి. ఎన్. ఆర్ కళాశాల ఎన్. ఎస్. ఎస్ విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. డి. శ్రీనివాస్, డా. వాల్యా, డా. వై. రవివర్ధన్, వాలింటర్లు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో మహారక్తదాన శిబిరం

ఖమ్మం కల్చరల్, మార్చి14, ప్రభాతవార్త:-



గాయత్రి డిగ్రీ కళాశాల ఖమ్మంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం మహా రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్ధినులు పాల్గొని రక్తదానం చేశారు. డా. సందీప్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని రక్తం ఇవ్వడం వల్ల కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సునీల్‌కుమార్, డా. సందీప్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ గవర్నమెంట హాస్పిటల్, ఖమ్మం యన్ఎస్ఎస్ జిల్లా అధికారి యన్. శ్రీనివాస రావు, కళాశాల యన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి యస్. జయప్రద, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**హామీ ఇవ్వకపోయిన కాంగ్రెస్ అమలు చేసింది**

**డా.పులిపాటి ప్రసాద్**

ఖమ్మం, మార్చి14, ప్రభాతవార్త:



ఆర్య వైశ్య కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఏనాడు హామీ ఇవ్వకపోయినా చిత్తశుద్దితో అంకిత భావంతో ఆర్య వైశ్యులపట్ల ఉన్న అభిమానంతో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షదాయకమని ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఉపాధ్యాక్షులు, ఉమ్మడి ఖమ్మంజిల్లా మాజీ అధ్యక్షులు డా. పులిపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి 100రోజులు గడవకముందే ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించడం గొప్ప పరిణామం అని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్యులు ఖమ్మంనగరంలో స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాల్‌రావు, విశ్వేశ్వరరావు, సిద్ధంశెట్టి శ్రీకాంత్, వెల్లంపల్లి సుబ్బారావు, కొంకిమల్ల మృత్యంజయ గుప్తా, పుల్లారావు, వాసు, పాల్గొన్నారు.

## కాంపిటేషన్ బుక్స్‌పై అవగాహన

ఖమ్మంకల్చరల్, మార్చి 14, ప్రభాతవార్త:-



నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయలో శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటేషన్ బుక్స్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో డిఎస్సీ, టిఆర్టి ఆశావహుక్కులకు టెస్టులు నిర్వహించి టాప్ వచ్చిన అభ్యర్దులకు ఉచితంగా పుస్తకాలు అందించడం జరిగింది. సిలబస్ ఆధారిత పుస్తకాలను ముద్రించి అభ్యర్దులకు ఖమ్మంలోనే తిరుమల, బుక్‌స్టాల్ నందు అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. పోటీ పరీక్షలలో ప్రత్యేకంగా 2006 నుండి ఇప్పటి వరకు చాలా మంది అభ్యర్దులు ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారని అన్నారు. 3 నుంచి 8వ స్థాయి, 9,10 తరగతి స్కూల్ బుక్స్ ఆధారంగా రూపొందించడం జరిగిందని, మార్చి 4తేదిన ప్రకటించిన సిలబస్ ప్రకారం రూపొంది ంచిన ఏకైక పుస్తకమని అన్నారు. కాంపిటేషన్ ఎగ్జామ్స్ కావాల్సిన మెల కువలు ఈజీ మెధడు పోటీ పరీక్షల్లో మరింత అవగాహన కల్పించారు. ప్రతి అభ్యర్ది అను పబ్లికేషన్స్ వారు ఆఫర్లు ఇస్తున్న ఈ పుస్తకాలను కొని ఎగ్జామ్‌కి ప్రిపేర్ కావాల్సిందిగా డైరెక్టర్ ఎస్‌జిటి అండ్ ఎస్‌ఏ టాపర్ శివయ్య పొన్నగంటి కోరారు. ఈ ప్రోగ్రాంను లైబ్రరీ నాగన్న ఆధ్వర్యంలో జయప్రదం చేశారు.

## అన్నదాన కార్యక్రమం

ఖమ్మం కల్చరల్, మార్చి 14, ప్రభాతవార్త:-



నగరంలోని జెడ్పిసెంటర్ పోలాస్ ప్రాంగణంలో జైశ్రీమన్నారాయణ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామి వారి మంగళాశాసనములతో సీనియర్ పత్రికా పంపిణీ దారుడు, స్వాతంత్ర సమరయోధులు శ్రీమాన్ పోలా నాగయ్య గుప్తా, రాధ గార్ల దివ్యస్మృతితో వారు జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారుగా 500 మంది పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పోలా శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## నియమాకాల్లో సత్తా చాటిన ప్రియదర్శిని

ఖమ్మంవిద్యావిభాగం, మార్చి14, ప్రభాతవార్త:-

ప్రియదర్శిని మహిళా సాంకేతిక కళాశాలకు చెందిన 52మంది విద్యార్ధినులు కొడ్నేస్ట్ టెక్నాలజీస్, బెంగుళూర్‌కు ఎంపిక అవ్వడం పట్ల కళాశాల చైర్మన్ నవీన్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. కోడ్నెస్ట్ అనేది విద్యార్ధులకు శిక్షణ ఇచ్చే ఒక ఎడ్యుటెక్ వారు విద్యార్ధుల కోసం ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తారని జావా, ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్ టెస్టింగ్ వంటి రెండు కోర్సుల్లో విద్యార్ధులకు శిక్షణ ఇచ్చి వారికి తగిన భవిష్యత్తుకు మార్గం చూపేందుకు తోడ్పాటు లభిస్తుందన్నారు. తమ కళాశాలకు చెందిన 52మంది విద్యార్ధినులు 4రౌండ్లలో ఫ్రీ ప్లేస్‌మెంట్ సాధించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. బి. గోపాల్, అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, అధ్యాపకులు విద్యార్ధినులు పాల్గొన్నారు.

## ఎస్సీకార్పొరేషన్ ఈడీగా ఏలూరి శ్రీనివాస్

ఖమ్మం, మార్చి14, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అద్యక్షులు ఏలూరి శ్రీనివాస రావుకు ఖమ్మం నూతన కలెక్టరేట్‌లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ప్రభుత్వం తిరిగి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా గురువారం ఆయన కలెక్టరేట్‌లో ఈడీగా పదవి బాధ్యతలు చేపట్టారు. తొలుత జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా టిజివో అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్, వల్లోజి శ్రీనివాసరావు, డైరెక్టర్లు వెంటపల్లి సత్యనారాయణ ప్రసన్నకుమార్, ఏవో శ్రీనివాసరావు, కృష్ణకుమారి, గుంటుపల్లి శ్రీనివాసరావు, పొట్ట పంజర రామయ్య, బాలకృష్ణ, దుర్గా ప్రసాద్, పలు ఉద్యోగ సంఘాల నేతలు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు ఏలూరి శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు బరువుల మిషన్లు పంపిణీ

కార్పొరేషన్, మార్చి14, ప్రభాతవార్త:-



నగరంలో సారధినగర్, జూబ్లిపుర, 48వ డివిజన్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శ్రీరామ మందిరం దగ్గర అంగన్‌వాడి కేంద్రాలకు డిజిటల్ మిషన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షులు బోజడ్ల సత్యనారాయణ, డివిజన్ ఇంచార్జ్ తవిడబోయిన రవీంద్ర, మహిళా అధ్యక్షులు సింగారం యకలక్ష్మి, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య తదితరుల ఆధ్వర్యంలో డిజిటల్ వేయింగ్ మిషన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సిసిడిఓ హరిత, సూపర్‌వైజర్, హెడ్ మాస్టర్ నీరజ పాల్గొన్నారు. ఈ వేయింగ్ మిషన్‌లకు సహకరించిన దాతలు పండ్ల ఉదయభాస్కర్, పద్మా, 48వ డివిజన్ బూతు బాధ్యులు పాల్గొని జయప్రదం చేసినారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# ప్రాతినిధ్య, గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వకుంటే భారీ ఆందోళనలు

- కొత్త మైన్స్ రావాలి
- సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దు
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు

వాసిరెడ్డి సీతారామయ్య




*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :*

సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల సర్టిఫికెట్లను ఇవ్వాలని లేకుంటే భారీ ఆందోళనలు నిర్వహిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి గుర్తింపు ఎన్నికలు పూర్తై మూడు నెలలైనా గుర్తింపు, ప్రాతినిధ్య సర్టిఫికెట్లు ఇవ్వలేదని అన్నారు. స్ట్రక్చర్, జేసీసీ, ఏరియా లెవెల్ సమావేశాలు వెంటనే నిర్వహించాలన్నారు. ఇప్పటికే ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దృష్టికి కొన్ని సమస్యలు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రధానంగా సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త మైన్స్ రావాలన్నారు. కోయగూడెం ఓసీ అరవిందో కంపెనీకి వెళ్లిందని, దాన్ని వెంటనే రద్దుచేసి సింగరేణి సంస్థ నిర్వహించాలన్నారు. శ్రావణపల్లి, సత్తుపల్లి, కేకే-6 ఇంక్లైన్ తదితర మైన్స్ తీయాలని అన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కమ్‌టాక్స్‌ను యాజమాన్యమే కట్టాలని, సొంతింటి కలను నెరవేర్చాలన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దని ఇప్పటికే అనేక మార్లు చెప్పడం జరిగిందని అన్నారు. టీబీజీకేఎస్ గుర్తింపు ఎన్నికల్లో పోటీచేయకుండా పోవడానికి రాజకీయ జోక్యమే ప్రధాన కారణమన్నారు. తమ యూనియన్ సింగరేణి కార్మికుల శ్రేయస్సు, సంస్థ అభివృద్ధి కోసం పనిచేస్తుందని, పెండింగ్ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు మిర్యాల రంగయ్య, శేషయ్య, ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, మేకల ఈశ్వరరావు, రామనర్సయ్యలు పాల్గొన్నారు.

## ఆరోగ్య జాగ్రత్తలపై వ్యవసాయ కూలీలకు అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :*



మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సీడీపీవో పి.జయలక్ష్మి గురువారం మండలంలోని అన్నారం గ్రామంలో వ్యవసాయ కూలీలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ఆవశ్యకతను, పెరటితోటల పెంపకం, పౌష్టికాహారం తదితర అంశాలపై వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పోషన పక్వాడ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల, ఏడబ్ల్యూటీ కళావతి, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికునికి తీవ్రగాయాలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం సీహెచ్‌పీలో గురువారం రెండవ షిఫ్ట్ నందు ఎల్.సుబ్రహ్మణ్యం నాయుడు అనే కార్మికుడు ప్రమాదవశాత్తు బెల్ట్‌లో పడిపోవడంతో కాలుకు తీవ్రగాయాలయ్యాయి. విధులు నిర్వహిస్తుండగా పుల్కాట్ వేసి పనిచేస్తుండగా బెల్ట్ ఆన్ కావడంతో బెల్ట్‌పై ఉన్న కాలుకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడిన సుబ్రహ్మణ్యం నాయుడుని వెంటనే ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఆస్పత్రి అక్కడి నుంచి హైద్రాబాద్ తరలించినట్లు ఏరియా కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన సుబ్రహ్మణ్యం నాయుడుని ఏరియా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్ తదితర యూనియన్ల నాయకులు ఆస్పత్రిలో పరామర్శించినట్లు తెలిపారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలు

-శ్రీవేంకటేశునికి ప్రత్యేక పూజలు

నిర్వహించిన ఎమ్మెల్యే పాయం దంపతులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం 9వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు గురువారం బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ దంపతులు, ఆలయకమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏరియా కార్మికసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ శిక్షణా తరగతులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్‌లు శిక్షణా తరగతుల్లో పాల్గొని క్యాడర్స్‌కు, జాతీయ సంఘాల పాత్ర, కార్మిక వర్గంలో ట్రేడ్ యూనియన్ ఆవశ్యకత, ఏఐటీయూసీ పాత్ర, పరిశ్రమల్లో రాజకీయ జోక్యం తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు మిర్యాల రంగయ్య, శేషయ్య, ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, మేకల ఈశ్వరరావు, రామనర్సయ్య, మేకల ఈశ్వర్రావు, ఆవుల నాగరాజు, పుల్లారావు, నంబూరి శ్రీనివాసరావు, సురేందర్, గాంధరరావు, మల్లికార్జున్, షాబీర్‌పాష తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపనలు

*అశ్వాపురం,మార్చి14,ప్రభాతవార్త.*

మండలంలో పలు అభివృద్ధి పనులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపనలు చేశారు. వెంకటాపురం నుండి మామిళ్ళవాయి వరకు 112.50లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణానికి, మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆనందాపురం వరకు 225లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణానికి, 135లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రామచంద్రాపురం వాటర్ ట్యాంకు నుండి ఇరవెండి రోడ్డువరకు బిటిరోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లు అలసత్వం వహించకుండా వెంటనే నిర్మాణాలను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుక్కాని బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత ఎంపీటీసీలు కమటం నరేష్, బేతం రామకృష్ణ జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎస్‌కె ఖదీర్ తహశీల్దార్ బి స్వర్ణ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామప్రజలు పాల్గొన్నారు.



## విద్యుత్ ఉద్యోగులకు డీఏ విడుదల చేయాలి

- బీటీపీఎస్ వద్ద ఉద్యోగుల ధర్నా


*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :*



విద్యుత్ ఉద్యోగులకు డీఏ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు టీఎస్‌పీఈయూ-1535 యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏ లను విడుదల చేయాలని ప్లకార్డులు పట్టుకొని ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ ప్రెసిడెంట్ వి.ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్డీ.రఫీ, గోపీ, శ్రీనివాస్, రవికుమార్, వీరబాబు, చినరాజు, గఫార్, కృష్ణవేణి, రమాదేవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

*అశ్వాపురం,మార్చి14,ప్రభాతవార్త.*




మండలకేంద్రంలోని రైతువేదికలో గురువారం తహశీల్దార్ బి స్వర్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 30మంది లబ్దిదారులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితప్రయాణం, చేయూత పథకం ద్వారా 10లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్లవరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లకు 5లక్షల రూపాయలు ఆర్థికసాయం ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత ఎంపీటీసీలు లబ్దిదారులు పాల్గొన్నారు.

# మానవ శరీరంలో ముఖ్యమైనవి మూత్రపిండాలు: ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త:** మానవ శరీరంలో ముఖ్యమైన అవయవం మూత్రపిండాలేనని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం ప్రభుత్వ వైద్యశాలలో వరల్డ్ కిడ్నీ డే వేడుకల్లో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్యతోపాటు, మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు. ముందుగా వరల్డ్ కిడ్నీడేను పురస్కరించుకుని కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానుగునంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో వచ్చే వ్యాధుల



బారినుంచి బయటపడాలంటే తప్పనిసరిగా ఆరోగ్యంపై, తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలని సూచించారు. మానవ శరీరంలో అతి ముఖ్యమైన మూత్రపిండాలు శరీరంలోని వ్యర్థాలను, విష పదార్థాలను తొలగించేందుకు పనిచేస్తాయని మూత్రపిండాల పనితీరుపైనే మానవ శరీరం ఆధారపడి ఉంటుందని అన్నారు. మూత్రపిండాలు దెబ్బతినడానికి ముఖ్యంగా డయాబెటిస్, అధిక రక్తపోటు వంటి అనేక జీవనశైలి మార్పు వలన కలిగే వ్యాధులే మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తాయన్నారు. మూత్రపిండాల పనితీరు బాగుండాలంటే ఉప్పును తగ్గించాలని, ఎక్కువ శాతం నీటిని తీసుకోవాలని సూచించారు. మూత్రపిండాల పనితీరు బాగుండాలంటే కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని, తీపి పదార్థాలను తక్కువగా తీసుకోవాలని, శాఖాహారాలనే ఆహారంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు బన్సీలాల్, లెఇనన్, ఏజీపీ సుధాకర్, కటకం దయాకర్‌రావు, డయాలసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల పేరుతో ఆస్తులను లాక్కోవడం సరైందికాదు



**గుండాల, ప్రభాతవార్త:** గుండాల మండలం కేంద్రంలో అప్పుచేసి తీర్చనందున బాధితుడి ఇంటిని ఆక్రమించుకోవాలని ప్రయత్నించడాన్ని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అప్పుపేరుతో ఓ ఇంటిని ఆక్రమించుకునేందుకు పదుల సంఖ్యలో వ్యక్తులను తీసుకెళ్లి తీవ్ర భయభ్రాంతులకు గురిచేయడం ఏమిటని ప్రశ్నించారు. బినామీ పెట్టుబడి దారుడు చేసిన ఈ వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతమైతే సహించేది లేదని తేల్చిచెప్పారు. ఇప్పటి వరకు అప్పులు ఇచ్చిపుచ్చుకునేవారు స్నేహపూరితంగా ఉండేవారని, కానీ ఆస్తులను ఆక్రమించుకునే చెడు సంస్కారం ఇప్పటి వరకు జరగలేదని అన్నారు. ఇచ్చిన అప్పుకు వడ్డీలకు వడ్డీలు చక్రవడ్డీలను కడుతూ ఆస్తులనే ఆక్రమించుకునే దుస్థితి మండలంలో ఎప్పుడూ జరగలేదని అన్నారు. ఇటు వంటి దుస్సహాసాలు మండలంలోని ఆదివాసీలకు ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. భవిష్యత్తులో అప్పులు ఇచ్చిపుచ్చుకునే వారు పరస్పరం సహాయసహకారాలను అందించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**గుండాల, ప్రభాతవార్త:**



రేలా రేలా సేవాసమితి ఆధ్వర్యంలో గుండాల మండలం సాయనపల్లిలో యూపిఎస్ పాఠశాల విద్యార్థులకు పరీక్షా మెటిరియల్‌ను అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు కొమరం సంజిత విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేసి మాట్లాడుతూ ప్రభత్వ పాఠశాలలో చదివే విధ్యార్థులకు తోడ్పాటను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ పాయం మంజుల, జాయింట్ సెక్రటరీ కొట్టం శ్రీకాంత్, ట్రెజరరీ కె.సరిత, ఎం.లలితత, రమాదేవి, దీపిక, రజిత, సావిత్రి సభ్యులు స్వరూప, టీచర్స్ రాంబాయ్, బన్సీలాల్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## గుండాలలో పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

**గుండాల, ప్రభాతవార్త:** ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను ఏజెన్సీ ప్రాంతమైన గుండాల పోలీస్ స్టేషన్‌ను, సరిహద్దు ప్రాంతాలను గురువారం సందర్శించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌ను సిబ్బందితో మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పరస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సంబందిత అధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానిక కృషి చేయాలని సూచించారు. సైబర్ క్రైం పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. నిషేధిత మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని సేకరించాలని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దామెరతోగు, వీరాపురం గ్రామాలను ఆయన సందర్శించారు.

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు: ఛైర్మెన్




**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** వేసవిలో ఇల్లెందు పట్టణంలో ప్రజలకు నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బంధీగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు పట్టణ ప్రజలు వేసవిలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనవద్దని ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సైతం తాగునీటిని అవసరమైనంత మేరకే సద్వినియోగం చేసుకోవాలని నీటిని వృథా చేయవద్దని సూచించారు. 24వార్డులలో ప్రతి రోజు నీటిని సరఫరా చేస్తామని అన్నారు. పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే 9505987252 నంబర్‌కు ఫోన్‌చేసి సమస్యను తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ యాదగిరి, మేనేజర్ అంకుశ్‌షావలి, డీఈ నవీన్, ఏఈ కుమార్‌స్వామి, కౌన్సిలర్లు నవీన్, వార రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 19వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బయ్యా అభిమన్యు మాట్లాడుతూ మాంటిస్సోరి, మార్గదర్శిని విద్యార్థులు జి.శ్రీజ85/100, ఏ.అభిజ్ఞ 83/100, 82/100 టాపర్లుగా నిలిచారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాలల ప్రిన్సిపల్స్ ఆర్వపల్లి రాధాకృష్ణ, బిజ్జు విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా అభిమన్యు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ అభినందించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### పరీక్షా కేంద్రంలో సమయం వృద్ధా చేసుకోవద్దు : జీఎం



**ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త14:** మరో రెండో రోజుల్లో పదోవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు సింగరేణి ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ విద్యార్థులకు పలుసూచనలు సలహాలు చేశారు.గురువారం జేకే సింగరేణి హైస్కూల్ నందు ఏర్పాటు చేసి పదోవ తరగతి విద్కోలు సమావేశంలో అయన ముఖ్య అతిథిగాహజరై విద్యార్థులతో ముచ్చటించారు.పరీక్ష కేంద్రానికి 20 నిమిషాలు ముంగానే చేరుకోని హాల్లో సమయం వృదా చేయకుండ పరీక్షలను రాయాలన్నారు.కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చున్నారు.అనంతరం విద్యార్థులకు హాల్‌టికేట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రామారావు సంతాప సభ వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ



**ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త14:** ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందిన జాతీయ ఇఫ్టూ సంఘం నాయకుడు కూరపాటి రామారావు సంతాప సభకు సంబంధించిన వాల్‌పోస్టర్స్‌నుగురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగ అసంఘం నాయులు మాట్లాడుతూ,అసంఘటి కార్మికుల సమస్యపై అలుపెరుగని పోరాటం చేసిన రామారావు మృతి కార్మిక లోకానికి తీరని లోటు అన్నారు.ఈ నెల 17న వరంగల్ జిల్లాలో జాతీయ ఇఫ్టూ కమిటీ అధ్వర్యంలో నిర్వహించే అయనసంతాప సభను విజయవంత చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు శ్రీను,మహేందర్,శ్రీనివాసు,లోకేస్,దేవేందర్,ఇంతియాజ్ పాల్గొన్నారు.

### కారుణ్య నియమాక పత్రాలు అందజేత



**ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త14:** ఇల్లందు సింగరేణి ఏరియా పరిధిలో మెడికల్ ఆన్‌ఫిట్,డెత్ అయినటు వంటి కార్మికుల పిల్లలకు కారుణ్య నియమాక పత్రాలను జీఎం జాన్ ఆనంద్‌గురువారం అందజేశారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,ప్రస్తుత సింగరేణి భవిష్యత్తు నేడు ఉద్యోగంలో చేరుతున్న యువ కార్మికుల పై ఉందన్నారు.అధికారులు,కార్మికులు,యునియన్స్ సమిష్టిగా పనిచేస్తే సంస్థ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు.పని ప్రదేశంలో రక్షణతో కూడిన పనలు చేస్తుకార్మికులు వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటు సంస్థ అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నియామక ప్రతాలు అందుకున్న కార్మికు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అయోమయంలో గృహజ్యోతి!!

### అన్నిఅర్హతలు ఉన్నా రాని జీరో బిల్లు

దమ్మపేట, మార్చి 14 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా 200ల యూనిట్‌లోపు వారికి ఉచిత కరెంట్‌ను ప్రకటించింది. అయితే రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుతోపాటు ప్రజాపాలన దరఖాస్తు ఉండి 200ల యూనిట్‌ల లోపు మీటర్ రీడింగ్ వచ్చినా జీరో బిల్లు మాత్రం రాలేదు. నగదు చెల్లించాలని బిల్లు వచ్చింది. దీంతో గృహజ్యోతి పథకానికి తమకు అర్హత ఉన్నా వర్తించలేదంటూ మాకు బిల్లు వచ్చిందని అనేక మంది పేద ప్రజలు ఎంపిడిఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. మరలా జిరాక్స్‌లు తీసుకొని కార్యాలయంలో సమర్పిస్తున్నారు. మార్చి నుండి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికి 200ల యూనిట్ లోప ఉచిత్ విద్యుత్ వినియోగం చేసిన వారికి జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో తాము ప్రజాపాలనతో




విద్యుత్ మీటర్ నెంబర్ వేసి రేషన్ కార్డు సమర్పించి దరఖాస్తు తీసుకున్నామని మాకు ఇంక కరెంట్ బిల్లు రాదులే అనుకున్న అనేక మందికి కరెంట్ బిల్లులు వచ్చాయి. ఇదేమిటని అడిగే ఎంపిడిఓ కార్యాలయానికి, విద్యుత్ కార్యాలయానికి వెళ్ళి దరఖాస్తులు ఇవ్వాలని చెబుతుండటంతో అనేక మంది పనులు మానుకొని కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తూ జీరో బిల్లు కోసం ఎదురు చూస్తున్నారు. తీరా అక్కడికి వెళితే మీరు చేసిన దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. ఇప్పుడు ఎడిట్ ఆప్షన్ కూడా అంటూ సమాధానాలు వినిపిస్తున్నాయి. దీంతో లబ్ధిదారులు కార్యాలయాల వద్ద ఎవరిని అడగాలో తెలియక అయోమయ పరిస్థితులకు గురౌతున్నారు. తాము పూర్తి స్థాయిలో అన్ని దరఖాస్తులు సమర్పించి అన్ని అర్హతలు ఉన్నా తప్పు ఎక్కడ జరిగిందో అర్థం కాని పరిస్థితి. క్షేత్రస్థాయి సిబ్బంది గాని, దరఖాస్తు నమోదు సమయంలో గాని తప్పుగా నమోదు చేయడమే మాకు శాపంగా మారిందా అనేది తెలియాల్సి ఉంది. దీనిపై కొంత మంది చెబుతున్న సమాధానం ఏంటంటే ప్రైవేట్ వ్యక్తులచే డేటా ఎంట్రీ నిర్వహించడంతో ఆన్‌లైన్ దరఖాస్తు నింపే క్రమంలో తప్పులు దొర్లినట్లుగా కొందరు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో అర్హత ఉన్న అనేక మంది గృహజ్యోతి పథకానికి నోచుకోలేదు. ప్రస్తుతం తమకు వచ్చిన కరెంట్ బిల్లు కట్టాలా వద్దా, కట్టక పోతే ఒక సమస్య, కడితే ఒక సమస్య ఇలా అయోమయంలో గృహజ్యోతి లబ్ధిదారులు కొట్టిమిట్టాడుతున్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## తరగతి గదిలో వర్క్‌బుక్స్ సమర్థవంతంగా వినియోగించాలి

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):

ప్రతీ పాఠశాలలో వర్క్‌బుక్స్ నియమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ అమృతలూరి నాగరాజశేఖర్, జిల్లా కమ్యునిటి మొబిలైజేషన్ అధికారి ఎస్ సైదులు అన్నారు. గురువారం మండలంలోని అచ్యుతాపురం, కొత్తనారంవారిగూడెం, ప్రాథమిక పాఠశాలల్ని ఆకస్మికంగా వారు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వర్క్‌బుక్స్, నోట్స్‌లను, మధ్యాహ్నభోజన పథకాన్ని, రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతీరోజు పాఠం పూర్తయిన వెంటనే దానికి సంబంధించిన వర్క్‌బుక్‌లోని అంశాలను విద్యార్థులచే పూర్తిచేయించి తప్పులను సరిచేయాలని అలా చేయకపోతే కనీస భాషాగణిత సామర్థ్యాల సాధనా లక్ష్యం నెరవేరదని అన్నారు. విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాధించేందుకే ప్రభుత్వం ఎంతోఖర్చుతో పుస్తకాలను అందిస్తుందని వీటిని విద్యార్థుల మెరుగుదలకు కృషిచేయాలన్నారు. అనంతరం అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి డిజిటల్



తరగతులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలంటే భయం లేకుండా మంచి లక్ష్యసాధనతో ముందుకు సాగాలని అన్నారు. అదే విధంగా మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం హరిత, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, మల్లేష్, సోమరాజు, రమేష్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 14 (ప్రభాతవార్త):



నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఎక్కడ ఉన్నా తన నియోజకవర్గం ప్రజలకు చెందిన పలు అంశాల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని అనారోగ్యానికి గురై వివిధ హాస్పిటల్స్‌లో ట్రీట్‌మెంట్ చేపించుకొని ఖర్చు చేసిన డబ్బులను తన ద్వారా సహాయం చేసి వారి ఆర్థిక భారాన్ని తగ్గించాలనే తపనతో పలువురికి చెందిన సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను హైదరాబాద్‌లోని సెక్రటిరియేట్‌లో అందజేశారు. గురువారం హైదరాబాద్ వెళ్ళిన జారె ఆదినారాయణ ఆయన వద్దకు వచ్చిన 50 మందిఅప్లికేషన్‌లను, వాటికి మందుల బిల్లులను ఆయనే సెక్రటరియేట్‌లోని అధికారికి అందజేశారు.

## గాలికుంటు టీకాల సద్వినియోగం చేసుకోవాలి

అశ్వారావుపేట అర్బన్, మార్చి 14 (ప్రభాతవార్త):

నేటి నుండి నెల రోజుల పాటు పశుసంవర్థక శాఖ పశువులకు జరుగు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారిని స్వప్న గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 7గంటల కల్లా మీ గ్రామానికి సిబ్బంది వస్తారని కావున గేదెలు, ఆవులు, దూడలు, ఎద్దుకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు.

## వాగొడ్డుగూడెంలో బోరు పనులకు భూమిపూజ

అశ్వారావుపేట రూరల్, మార్చి 14 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని వాగొడ్డుగూడెం గ్రామంలో మంచినీటి బోరు ఏర్పాటుకు గురువారం భూమిపూజ చేశారు. గ్రామానికి బోరు కావాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను అడగ్గా వెంటనే స్పందించిన ఆయన బోరుని మంజూరి చేయించారు. ఈ క్రమంలో గురువారం ఎంపిడిఓ శ్రీనివాస్ కొబ్బరి కాయకొట్టి పనులు ప్రారంభించారు. బోరు ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే జారెకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులలో కనీస సామర్థ్యాలను సాధించాలి

దమ్మపేట, మార్చి 14 (ప్రభాతవార్త):



మౌలిక భాష మరియు గణిత సామర్థ్యాల సాధనకై ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని, దీనికై ప్రభుత్వం సరఫరా చేసిన హ్యాండ్‌బుక్స్, విద్యార్థుల వర్క్ బుక్స్ సమర్థవంతంగా వినియోగించినప్పుడే విద్యార్థులలో కనీస సామర్థ్యాల సాధన సాధ్యమౌతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎ నాగరాజశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని మందలపల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లా కమ్యునిటి మొబిలైజేషన్ అధికారి ఎస్‌కె సైదులుతో కలిసి సందర్శించారు. పాఠశాలలో అమలౌతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. పిల్లల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వర్క్‌బుక్ అమలౌతున్న తీరును పరిశీలించి, విద్యార్థుల హాజరుశాతం కూడా సంతృప్తికరంగా ఉండటం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. కొంతమంది పిల్లలు ఆశించిన సామర్థ్యాలను సాధించడంలో వెనుకబడి ఉండటాన్ని గమనించి సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

## నేటి నుండి గాలికుంటు వ్యాధి టీకాలు

దమ్మపేట, మార్చి 14 (ప్రభాతవార్త):

పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలో నేటి నుండి అనగా 15.03.2024 నుండి 15.04.2034 వరకూ నెలరోజుల పాటు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారిని ఎం స్వప్న గురువారం తెలిపారు. మండలంలోని ఆవులు, గేదెలు, ఎద్దు, దూడలు మొదలైన పశువులకు పశువైద్య బృందం ఆధ్వర్యంలో టీకాలు వేయనున్నట్లు తెలిపారు. గాలికుంటు వ్యాధి వలన పశువులకు అపార నష్టం జరుగుతుందని కనుక వ్యాధిని నిరోధించే టీకాలు తప్పని సరిగా వేయించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కావున పశుసంవర్థక సిబ్బంది మీ గ్రామానికి వచ్చినప్పుడు మీ పశువులకు టీకాలు వేయించుకోవలసిందిగా తెలిపారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## సామూహిక అన్నప్రాసన,శ్రీమంతాలు



దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,14,

పోషణపక్వడ్ లో బాగంగా రాచురుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోగల రాచూరుపల్లి అంగన్‌వాడి కేంద్రంలో సాముహిక అన్న ప్రాసనలు,శ్రీమంతలు సిడిపిఓ జ్యోతి,సూపర్‌వైజర్ శ్రీదేవి అద్యర్యంలో నిర్వహించారు.సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ పోషకాహారం యొక్క ఆవశ్యకతను తెలిపారు.ముఖ్యంగా గర్భిణి,బాలింతలు పోషకలు కలిగిన ఆకుకూరలు,పండ్లు,కూరగాయలు తీసుకోవటం ద్వారా ఎన్నో పోషకాలు లభిస్తాయన్నారు.అంగన్‌వాడిలో అందిస్తున్నా సేవలు లబ్ధిదారులు వినియోగించు కోవాలన్నారు.తల్లులు తమ పిల్లల బరువు అంగన్‌వాడి సెంటర్లలో తెలుసుకోవాలని,బరువు తక్కువ ఉన్న పిల్లలకు ప్రత్యేక పోషకహారం అందించాలన్నారు.పిల్లలకు పోషకహారం అంగన్‌వాడి సెంటర్లలో లభిస్తుందన్నారు.ప్రిస్కూలు గురించి అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరి రవి,ఎ,ఎ,ఎన్ఎం. సరస్వతి,అంగనవాడి టిచర్లు,గర్భిణి స్త్రిలు,బాలింతలు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అశ్వారావుపేట రూరల్, మార్చి 14 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన నేపధ్యంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం మండల ఆర్యవైశ్య సంఘం ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు జల్లిపల్లి లోక్‌నాద్ గుప్త, శీమకుర్తి వెంకటేశ్వరరావు, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, గుడివాడ కృష్ణ, వాసవిక్లబ్ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజ్, చాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జల్లిపల్లి కృష్ణ, భోగవల్లి రాంబాబు, శీమకుర్తి సుబ్బారావు, తోకల సత్యనారాయణ, బాలయ్య, వంటిపల్లి నర్సింహారావు, కాంగ్రెస్ నాయ కులు జేష్ఠ సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి జనసేన ఆర్థిక సహాయం

అశ్వారావుపేట టౌన్, మార్చి 14 (ప్రభాతవార్త):



పట్టణ సమీప మెరుపుకాలనీలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధిత పొట్టేళ్ళ పోలయ్య కుటుంబానికి జనసేన పార్టీ తరపున గురువారం పార్టీ ఇంచార్జి డేగల రామచంద్రరావు, జనసైనికులు పరామర్శించి రూ.15వేల ఆర్థిక సహాయం చేశారు. జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ స్ఫూర్తితో ఈ సహాయం చేసినట్లు డేగల రామచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ముయ్యబోయిన ఉమాదేవి, శ్రావణ్, నక్క సత్తి, మంగదొడ్డి ఆనంద్, సాయి, రాజేష్, మల్లం రామకృష్ణ, క్రాంతికుమార్, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మహిళా అవార్డులు - రవీంద్రభారతిలో సన్మానాలు - జిల్లా నుంచి నలుగురికి దక్కిన గౌరవం



కొత్తగూడెం, మార్చి 14 - (ప్రభాతవార్త):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళాశిశు సంక్షేమశాఖ ద్వారా ఉత్తమ సేవలకు గుర్తింపు నిచ్చారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆ శాఖ మంత్రి సీతక్క, వివిధ శాఖల అధికారులు వారిని



సన్మానించారు. జిల్లాకు చెందని జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, అశ్వారావుపేట సీడీపీవో రోజారాణి, కొత్తగూడెం సూపర్వైజర్ కాగితపు రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ ప్రమీలకు ఉత్తమ పురస్కారాలు అందజేశారు. మంత్రి సీతక్కతో పాటు శిశు సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ, డైరెక్టర్ క్రాంతి వెస్లీ చేతుల మీదుగా అవార్డులు ఇచ్చారు.

## అరుణ చిత్రపటానికి స్నేహితులు నివాళి

అశ్వాపురం,మార్చి14,(ప్రభాతవార్త):
మండలపరిధిలోని సీతారామపురం గ్రామానికిచెందిన గంటా అరుణ మృతిచెందగా గురువారం ఆమె దశదిన కర్మలు నిర్వహించారు.దశదిన కర్మలకు చిన్ననాటి స్నేహితులు హాజరై అరుణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో శ్రీ శివ కామేశ్వరి ట్రేడర్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఒరుగంటి రమేష్ కొర్లకుంట రాంబాబు కెవి రావు రామమూర్తి శ్రీనివాసరావు పుల్లయ్య ఎన్ శ్రీనివాసరావు శ్రీనివాసరెడ్డి ముత్తారెడ్డి వాణి కోటేశ్వరి పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మండల కాంగ్రెస్




కారేపల్లి, మార్చి 14, (ప్రభాతవార్త):
సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క ఫోటోస్‌తో ముద్రించిన క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సురేందర్ మనీయర్, ఎస్సీ సెల్ మండల నాయకులు మేదరి టోనీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ వినోద్‌నాయక్, హర్షనాయక్, నవీన్ నాయక్, వినోద్, రాంబాబు, తురక అనిల్, తాళ్ళ సన్నీ, సీనియర్ నాయకులు భీముడు, కడియాల సుధాకర్, అర్జున్‌రావు, మహిళ నాయకురాలు నాగవేణి, గుగులోత్ పద్మ, పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నేతలు



కారేపల్లి, మార్చి 14, (ప్రభాతవార్త):
కారేపల్లి మండల పరిధిలోని సూర్యతండాకి చెందిన కారేపల్లి మండలం పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు భూక్యా తిలక్ కిషోర్, సౌమ్య దంపతుల కుమారుడు మత్విక్ సాయి మొదటి జన్మదినం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మాలోతు శకుంతల కిషోర్, కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మోహన్‌కృష్ణ, ఇమ్మడి తిరుపతిరావు, ప్రభుత్వ వైద్యులు శ్రేష్ఠ, చందన, మండలంలో పనిచేస్తున్న తోటి పంచాయితీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## 10వ తరగతి విద్యార్థులకు స్టేషనరీ అందజేత



కారేపల్లి, మార్చి 14, (ప్రభాతవార్త):
10వ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో మండల పరిధిలోని మాణిక్యారం పాఠశాలలో 10వ తరగతి చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు గురువారం రూప్లాతండా గ్రామానికి చెందిన ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో స్టేషనరీ అందజేశారు. మాణిక్యారం పాఠశాలలో పేరెంట్ పాతశార్ల నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకునే 9మంది 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రూప్లాతండా గ్రామానికి చెందిన ఉద్యోగస్తులు ఇరిగేషన్ డీఈ భూక్యా లాల్‌సింగ్, సీఐ భూక్యా రవీందర్, ఉపాధ్యాయులు నునావత్ వెంకన్న, భూక్యా శ్రీనివాస్‌ల ఆర్థిక సహాయంతో విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టేషనరీని కొనుగోలు చేసి రూప్లాతండా గ్రామ పెద్దమనిషి నునావత్ వస్రాం చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉద్యోగస్తులు మాట్లాడుతూ.... తాము చదువుకున్న గ్రామంలోని పాఠశాలకు తమ వంతుగా చేపట్టామన్నారు. భవిష్యత్తులో సైతం రూప్లాతండా గ్రామానికి సంబంధించిన ఉద్యోగస్తులు సామాజిక సేవలో భాగంగా మరిన్నీ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. విద్యార్థులకు స్టేషనరీ అందజేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు బిక్కూలాల్‌లు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



కారేపల్లి,మార్చి 14,, (ప్రభాతవార్త):
కారేపల్లి మండల పరిధిలోని వెంట్యాతండా గ్రామానికి చెందిన రైతు గుగులోతు దేశ్య (55) అప్పుల బాధతో మనస్తాపం చెంది ఇటీవల ఆత్మహత్యచేసుకున్నారు. మృతుడు దేశ్యా కుటుంబ సభ్యులను గ్రామస్తులతో కలిసి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. పెద్దకర్మ కార్యక్రమానికి తమవంతు సహాయంగా 50కేజీల బియ్యంను కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న సహాయ కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో67 లైవ్ జిల్లా ఇన్‌చార్జీ బాలు నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భర్త గుగులోతు భగవాన్ లాల్, మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ శ్రీను, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్‌నాయక్, నాయకులు జర్పుల లాలు, గుగులోత్ బాబులాల్, బానోత్ వెంకట్రామ్, బానోత్ రమేష్, గుగులోత్ శివ, ఆంగోత్ కుమార్, ఇస్లావత్ కృష్ణ, గుగులోత్ సాయికుమార్, బానోత్ ప్రేమ్, బానోత్ ఉదయ్, ఆంగోత్ నివాస్, జర్పుల హేమంత, గ్రామస్తులు వాంకుడోత్ హీరాలాల్, వాంకుడోత్ కృష్ణ, భూక్యా బావుసింగ్, ఆంగోత్ శివలాల్, భూక్యా బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలకు బల్లలు వితరణ

వైరారూరల్,మార్చి14,(ప్రభాతవార్త):
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలకు వివిధ రకాల మౌళిక వసతులు కల్పించడంలో లయన్స్‌క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, గతంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ తరగతుల్లో భాగంగా టివిలు అందజేశామని, విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా సామాగ్రిని ఇచ్చామని తల్లిదండ్రులు కూడా





పాఠశాలల యొక్క అభివృద్ధిలో భాగస్వాములు కావాలని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నీటి సంఘం మాజీ అధ్యక్షులు దొడ్డా పుల్లయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి రూ.20వేలు నిధులు అందించాలని, మిగతా రూ.20వేలు లయన్స్‌క్లబ్‌ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సహకారంతో గురువారం లక్ష్మీపురం పాఠశాలలో బల్లలు అందించడం జరిగిందని తెలిపారు. బల్లలు పంపిణీ కార్యక్రమంలో తాను భాగస్వామినయ్యానని, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలియజేశారు. మండలంలోని స్నానాల లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల నందు డాక్టర్ కాపా మురళీకృష్ణ, గ్రామస్థులు దొడ్డా పుల్లయ్య తల్లి సుశీల జ్ఞాపకార్థం రూ.40వేలు విలువ కలిగిన విద్యార్థులు కూర్చునేందుకు, వ్రాసుకునేందుకు ఉపయోగపడే ప్రత్యేకంగా తయారు చేయించిన బల్లలను పాఠశాలకు వితరణ చేసిన సందర్భంగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు వెలిశెట్టి నర్సింహారావు, క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్ అమ్మిక రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ బొల్లం శ్రీనివాసరావు, నూతి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి భారతి, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, మరికంటి రాంగోపాల్, వెంకటాచారి, సూరపనేని నాగేశ్వరరావు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్న “ వన్య ప్రాణులు ”

- అర్బన్ పార్కులో ఖాళీ అవుతున్న“ చుక్కల దుప్పులు ” -వీధి కుక్కల మాటున వేటగాళ్లు -నియంత్రించడంలో విఫలమైన అటవీశాఖ

**జంతు ప్రేమికుల్లో ఆందోళన**

*సత్తుపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:*

అడవి జంతువుల మాంసం రుచికి అలవాటు పడిన వేటగాళ్లు ఏదో రూపేనా వారి కోరిక తీర్చుకోవడం పరిపాటిగా మారింది. వీధి కుక్కల రూపంలో పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్కులో వీటి భారిన పడి చుక్కల దుప్పులు మృత్యువాతకు గురవుతుంటే అటవీశాఖ అధికారులు నియంత్రించడంలో విఫలమవడంతో అర్బన్ పార్కులో సురక్షితంగా పెరిగే చుక్కల దుప్పులు నానాటికి అంతరించిపోయే ప్రమాదం ఉందని జంతు ప్రేమికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సత్తుపల్లి మండలంలో మారుమూల గిరిజ ప్రాంతాలైన యాతాలకుంట, చెరుకుపల్లి, రేగళ్లపాడు, బుగ్గపాడు, చంద్రాయిపాలెం తదితర ప్రాంతాల్లో అ డవుల్లో జీవించే వన్య ప్రాణులు నేడు క్రమేపీ వేటగాళ్ల చేతిలో అయితేనేమి మరియు ఇతర కారణాలతో పై ప్రాంతాలలోని అడవుల్లో ఒక్క అటవీ ప్రాణి కనిపించదంటే ఈ ప్రాణుల పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఇక ఉన్న వన్య ప్రాణులు సత్తుపల్లి పట్టణం ఆనుకొని నీలాద్రి అర్బన్ పార్కు (రిజర్వ్ ఫారెస్ట్) దాదాపు 375 ఎకరాల భూ విస్తీర్ణంలో చుక్కల దుప్పులు సుమారు 200కు పైగా జీవిస్తున్నాయని అటవీశాఖ సిబ్బంది పేర్కొంటున్నారు. పట్టణానికి ఈ పార్కు అనుకొని ఉండటం వల్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో జంతువులు సురక్షితంగా ఉండే జోన్‌గా ఏర్పాటు చేశారు. ఈ దుప్పులను ప్రత్యక్షంగా చూడాలంటే ఈ అర్బన్ పార్కులో అప్పుడప్పుడూ కనిపిస్తుంటాయని, పరిసర గ్రామాలైన సత్తుపల్లి, ఎన్టీఆర్ కాలనీ,వెంగళరావునగర్, రాజీవ్‌నగర్, గౌరిగూడెం, కొత్తూరు, రేజర్ల, కిష్టారం,చౌడవరం, లంకపల్లి తదితర గ్రామాలకు చెందిన జంతు ప్రేమికులు అంటూ ఉంటారు. ఇవి క్రమేపి ఈ పార్కులో వీధి కుక్కల పేరుతో కొన్ని మృత్యువాతకు గురికాగా, మరికొన్ని



సింగరేణి ఓ సీ పక్కనే ఉండటం వల్ల ప్రతి రోజు చేసేటువంటి బాంబ్ బ్లాస్టింగ్‌ల సమయంలో బెదిరి పార్కు నుండి రోడ్డు మీదకు వచ్చినప్పుడు రోడ్డు ప్రమాదాలు జరిగి దుప్పులు మృత్యువాతకు గురవుతున్నాయి. అడవుల్లో ఎలాగా ఈ వన్య ప్రాణుల సందవ కనిపించడం లేదు కదా. కనీసం పెద్ద విస్తీర్ణం గల ఈ పార్కు అడవిలోనైనా ఈ ప్రాణులు మృత్యువాత పడకుండా చూడాల్సి న సంబంధిత శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాణులు క్రమేపీ అంతరించిపోతున్నాయని పై గ్రామాలకు చెందిన జంతు ప్రేమికులు, నిత్యం పార్కుకు వచ్చే వాకర్స్ తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

**వీధి కుక్కల మాటున వేటగాళ్లు ......**

నీలాద్రి అర్బన్ పార్కులో చుక్కల దుప్పులను వీధి కుక్కల మాటున వేటగాళ్లు హరిస్తున్నారని ఈ జంతువుల మాంసం సైతం కేజీ రూ. 1000 చొప్పున గుట్టు చప్పుడు కాకుండా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని పై గ్రామాల ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. గత ఏడాది క్రితం దశలవారిగా 10 చుక్కల దుప్పులు వివిధ ప్రమాదాల భారిన పడి మృత్యువాతకు గురవగా, బుధవారం ఒక దుప్పి,గురువారం ఒక దుప్పి వరసగా రెండు రోజులు కుక్కల భారిన పడి ఒకటి మృతి చెందగా, మరొకటి కాళ్లు విరిగి పశువుల ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రాణాపాయ స్థితిలో ఉంది. ఇలా ప్రతి సారి లెక్క లేకుండా ఈ ప్రాణులకు ప్రమాదాలు జరుగుతుంటే పట్టణంలో ఉన్న అటవీశాఖ సిబ్బంది ఎందుకు ఈ జంతువులు మృత్యువాత పడకుండా కాపాడలేక పోతున్నారని పై గ్రామాలకు చెందిన జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి ఆనుకొని ఉన్న ఈ అడవిని పార్కులా



సుందరంగా తీర్చి దిద్దితే ప్రజలకు వాకర్స్‌గా ఆహ్లాదకరంగా ఉంటుందని నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సింగరేణి, అటవీశాఖ, ప్రభుత్వం నుండి దాదాపు రూ. 2 కోట్లు వెచ్చించి పార్కును అభివృద్ధి చేశారు. ఈ పార్కులో ఏడాది పాటు జంతువులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా చెరువును ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్ని సదుపాయలు చేసిన ఈ పార్కులో ప్రతి ఏటా చుక్కల దుప్పులు సంతానం అభివృద్ధి చెంది గుంపులు గుంపులుగా పెరగాలే తప్ప, పార్కులో వేళ్ళ మీద లెక్కించే అన్ని దుప్పులు మాత్రమే ఉన్నాయని ఆశాఖ సిబ్బంది పేర్కొంటున్నారు. వీధి కుక్కల మాటున వేటగాళ్లు ఉండి ఈ దుప్పులను హరిస్తున్నారని, ఈ సంఘటనలు కొందరి అధికారుల కను సన్నల్లోనే జరుగుతుందనే అనుమానాలను జంతు ప్రేమికులు వ్యక్తపరచడం కొసమెరుపు.

**రేంజర్ వివరణ**

నీలాద్రి అటవీ పార్కుకు మూడు వైపులా పెన్సింగ్ తీగ ఉందని, నాల్గవ వైపు పెన్సింగ్ లేక పోవడం వల్ల దుప్పులు సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్‌కు బయటకు వెళ్తున్నాయని, తద్వారా కుక్కలు మరియు రోడ్డు ప్రమాదాల భారిన పడి మృత్యువాతకు గురవుతున్నాయని సత్తుపల్లి రేంజ్ అధికారిణి స్నేహలత అన్నారు. సింగరేణి ని ఆనుకొని ఉన్నటువంటి వైపు పెన్సింగ్ తీగ వేయాల్సి ఉన్నా వాళ్లు వేయలేదని, తాము పలు సార్లు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆవైపు పెన్సింగ్ లేక పోవడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని రేంజర్ స్నేహలత ప్రభాత వార్తతో అన్నారు.

## “బాలికా సాధికారత” పై అవగాహన

*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కుర్నవల్లి జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బాలికా సాధికారత అనే అంశంపై గురువారం అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఖమ్మం షీ టీమ్ ఎఎస్సై నాగేందర్, పిసి రాజు, భరోసా టీమ్ నుంచి రాజకుమారి, సఖి టీమ్ నుంచి సరిత హాజరై విద్యార్థులనుద్దేశించి వివిధ హెల్ప్ లైన్ నంబర్ల గురించి తెలియజేస్తూ మనలను మనం ఎలా కాపాడుకోవడం అనే అంశంపై వివరించారు. ఎఎన్ఎం ఆర్. సునీత మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జే. రూఫ్సి రాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్‌పిలు పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేసిన గుంజి గురవయ్యపై చర్యలు తీసుకోండి

### - బాధితురాలు బజారు మంగతాయి ఆవేదన

*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*



నమ్మించి మోసం చేయడంతో పాటు తన ఇంటిని, బంగారాన్ని కూడా తీసుకుని మోసం చేసిన గుంజి గురవయ్యపై చర్యలు తీసుకోకపోతే తమకు ఆత్మహత్యే శరణ్యం అని తల్లాడకు చెందిన బాధితురాలు బజారు మంగతాయి మహిళా సంఘం నాయకురాళ్ళతో కలిసి గురువారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలోని గుంజి గురవయ్య ఇంటి ముందు ఆందోళన చేపట్టింది. తాను తల్లాడ బస్టాండ్ ఎదురుగా హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా మెకానిక్‌గా పనిచేస్తున్న గురవయ్య తన హోటల్‌కు వచ్చి పరిచయం చేసుకుని పరిచయం ద్వారా తన ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకుని సోడా కంపెనీకి తాకట్టు పెట్టడంతో పాటు ఇంట్లో ఉన్న బంగారాన్ని బ్యాంక్‌లో తాకట్టు పెట్టి రూ. 20 లక్షలు తీసుకుని తనను మోసం చేశాడని, బంగారాన్ని కూడా చోరీ చేశాడని, దీనిపై పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయటం జరిగిందని బాధితురాలు తెలిపింది. ఈ మేరకు పోలీసులు కేసు కూడా నమోదు చేసినట్టు తెలిసింది. మంగతాయికి మద్దతుగా దిశా కమిటి మహిళలు సీతా కుమారి, నిర్మల, సత్యవతి, లక్ష్మీ, ధనమ్మ, సీతా, ఎన్‌జిఒ మారతమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొని సంఘీభావం తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సైనిక్ స్కూల్లో సీటు సాధించిన జోష్మిక

*కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్త*



జనవరి 28వ తేదీన సైనిక్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షా ఫలితాలలో ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ గురువారం విడుదల చేసిన ఫలితాలలో సీనియర్ అధ్యాపకులు మ్యాథ్స్ (గునుకుల) ఈశ్వరరావు సారథ్యంలో నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థిని కటికి జోష్మికా దేవి 271/300 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంక్ 714 సాధించి సైనిక్ స్కూల్ కోరుకొండ, ఆంధ్రప్రదేశ్ నందు అర్హత సాధించింది. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్ ఫలితాల్లో అరుదైన ర్యాంక్ సాధించటం పట్ల కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, ప్రముఖులతో అభినందనలు తెలిపారు. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన కటిక నరసింహారావు, మౌనిక దంపతుల కుమార్తె, కల్లూరు వార్త దిన పత్రిక విలేకరి కాకిత రామారావు మనుమరాలు అయిన జోష్మికాదేవి మండలంలోని శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ నందు విద్యను అభ్యసించడంతో సీటు సాధించినట్లు తెలిపారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ నుంచి 25 మంది విద్యార్థులు సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష రాశారని అందులో 17 మంది అర్హత సాధించారని తెలిపారు. 1:3 నిష్పత్తిలో ఐదుగురికి సీట్లు వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు. ధర్మసోత్ గోవర్ధన్ (207), కేలోత్ భవనీత్ (198), ఖమ్మంపాటి ప్రణయ్‌తేజ (193), కంచర్ల పిలిప్ వర్మ (188), భుక్య విష్ణేష్ (163)లకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గాయత్రి కోచింగ్ సెంటర్‌పై నమ్మకంతో పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఉజ్వల భవిష్యత్తుకు పనిచేస్తామని తెలిపారు.

## ఏకగ్రీవంగా మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడి ఎన్నిక



*కల్లూరు, మార్చి 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం, పేరువంచ మత్స్య పారిశ్రామిక ఎన్నిక ఏకగ్రీవమైంది. ఎన్నికల ఆఫీసర్ మురళి మాట్లాడుతూ ఈ రోజు నుండి బాడీ ఏర్పడిందని, సొసైటీలో కొత్త సభ్యత్వాలు పునరుద్ధరించుకోవచ్చని తెలిపారు. ఈ సారి సొసైటి చరిత్రలో మహిళలను డైరెక్టర్లుగా ఎంచుకోవడం విశేషం అన్నారు. మొత్తం తొమ్మిది మందిలో ఒకరు అధ్యక్షుడిగా మిగతా ఎనిమిది మంది డైరెక్టర్లుగా నియామక పత్రం ఎన్నికల అధికారి మురళి చేతుల మీదుగా అందుకున్నారు. సొసైటీ నూతన అధ్యక్షుడిగా మల్లా సైదులు, ఉపాధ్యక్షుడిగా పిట్టల విశ్వనాథం, కార్యదర్శిగా చింతకాయల పుల్లారావు, డైరెక్టర్లు మోకర జమలయ్య, జంజు నాగమణి, ఈడ నాగేశ్వరరావు, పిట్టల ఏసు, పిట్టల విశ్వనాథం, మల్ల చిన్న సైదులు, మేరుగు చెన్నారావు తదితరులను ఎన్నుకున్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*



ఈ నెల 17వ తేదీ ఆదివారం నుంచి నిర్వహించే ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ శిక్షణ నిర్వాహకురాలు వేము రజిత తెలిపారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగటానికి, ఎవరి సహాయ సహకారాలు లేకుండా తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# అన్నారుగూడెం పాఠశాలలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



సాధారణంగా ప్రైవేట్ పాఠశాలల్లోనే విద్యార్థులను ఆకర్షించడం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుండగా దానికి భిన్నంగా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంతో విద్యార్థుల్లో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పది విద్యార్థులు ఇప్పటివరకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో ఫొటోలు దిగి ఆనందంతో పాటు పాఠశాలను వీడిపోతున్నామనే బాధను కూడా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.దామోదర ప్రసాద్, మాదిరాజు నరసింహారావు,ఎంఎం. రాజకుమారి, శారదాదేవి, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుపాడు, అన్నారుగూడెం, మల్లవరం గ్రామాల్లో పోలీస్‌ల కవాతు



*తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు భరోసా కల్పించడం కోసం సిఆర్‌పిఎఫ్ జవాన్లతో కవాతు నిర్వహించారు. ఎస్సై బి. కొండలరావు ఆధ్వర్యంలో బిల్లుపాడు, అన్నారుగూడెం, మల్లవరం గ్రామాల్లో కవాతు నిర్వహించి, ప్రజలకు భరోసా కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజలు ధైర్యంగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగూడెం పాఠశాల వార్షికోత్సవం



*ఖమ్మం రూరల్, మార్చి 14, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ మండలంలోని మంగళగూడెం జిల్లా ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గురువారం పాఠశాల వార్షికోత్సవంతో పాటు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జైళ్లశాఖ ఉన్నతాధికారికి మాజీ ఖాదర్ బాబయి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని కోరారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థుల పరీక్షల్లో ఆందోళన చెందకుండా మంచి వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. కాంపాటి చలపతి, ఖారద్ బాయి దంపతులు పాఠశాల ఆటస్థలానికి లక్ష రూపాయల చెక్కును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మాజీ సర్పంచ్ యండపల్లి రాధిక, హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు వై.వెంకటేశ్వర్లు, కె.నర్సింహారావు, రమేష్, హరినాథ్, గ్రామ పెద్దలు, బోజడ్ల వెంకటయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఎండ్లపల్లి రవి, రాయల నర్సయ్య, కొప్పుల రామయ్య, వీరెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్య నివారణకు నిధులు మంజూరు



*నేలకొండపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*

గువ్వలగూడెం గ్రామం నందు మంచినీటి సమస్య తీర్చేందుకు గాను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి, స్థానిక పాలేరు శాసనసభ్యుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రూ.2లక్షల50వేలు నిధులు మంజూర్ చేసారు. ఈ మంచినీటి సమస్య నివారణ కొరకు ఏర్పాటు చేస్తున్న బోరుబావి పనులకు గురువారం గువ్వలగూడెం గ్రామ ఎంపిటిసి మెంబర్ వంగూరి ఉష కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, గ్రామ పెద్దలు ఈశ్వరప్రగడ రంగారావు, కాంగ్రేస్ పార్టీ నాయకులు లిక్కి వీరబాబు, జిల్లపల్లి నాగేశ్వరరావు, బంగారు, కందుల వెంకటేశ్వర్లు, షేక్.ఇబ్రహీం, వెంకయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



*కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*

10వ,తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవాలని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయురాలు ఏ.శైలా పిలుపు నిచ్చారు.కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని కోరారు.పాఠశాలలో 10వ,తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు.హెచ్ఎం ఏ.శైలా ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సి విద్యార్థులకు కోలాహాలంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు వీడ్కోలు పలికారు.అనంతరం పరీక్షలకు అవసరమైన పరీక్ష కిట్‌ను విద్యార్థులకు అందజేశారు.ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో కె.వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్‌లు పాల్గొని ప్రసంగించారు.10వ తరగతి విద్యార్థులు పాఠశాలతో, ఉపాధ్యాయులతో ఉన్న అనుబందాన్ని వ్యక్తపరిస్తూ బాదాతప్ప హృదయంతో వీడ్కోలును తీసుకోన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలా మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతోపాటు వినయం, సంస్కారం చాలా ముఖ్యమని అన్నారు.భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగినప్పుడు ఉపాధ్యాయులు చెప్పిన చదువుకు సార్ధకత ఏర్పడిందని భావిస్తామని తెలిపారు.కాగా విద్యార్థులు సిరి, పల్లవి, గాయత్రి, హరీష్, లోకేష్, గౌతమ్, సంగీత, స్వప్న, జశ్విత, దివ్య, ఉమాశ్రీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి.ఘనంగా నిర్వహించిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, ప్రపుళ్ళకుమారి, విజయశ్రీ, బాలాజీ, శంకరయ్య, మనీబెన్, శోభారాణి, శారద, కవిత, సీఆర్పీ మోహన్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 14 - ప్రభాతవార్త:*



మారుమూల గిరిజన గ్రావ వాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా అటవీ అధికారి కోటేశ్వరరావు, ఇతర అధికారులతో జిల్లా స్థాయి ఆర్‌వోఎఫ్‌ఆర్ కమిటీ సమావేశం నిర్వహించారు. పూసుకుంట, ఆళ్లపల్లి, కరకగూడెం వంటి మారుమూల గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. 634 మంది ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాదారులకు బోర్లు వేసుకునేందుకు అనుమతి మంజూరు చేశారని, బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో భాస్కర్‌నగర్ రోడ్డుకు సంబంధించి త్వరితగతిన ఫామ్ బీ రిపోర్టు ఇవ్వాలని డీఎఫ్‌వోకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏసీవో జనరల్ డేవీడ్‌రాజ్, కరకగూడెం జెడ్పీటీసీ కాంతారావు, కలెక్టరేట్ ఓఎస్డీ రమాదేవిలు పాల్గొన్నారు.




## నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*ముదిగొండ,మార్చి 14, ప్రభాతవార్త :*

పశుసంవర్ధక శాఖ ఆద్వర్యంలో పవువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఈ నెల 15 నుండి ఏప్రిల్ 14వరకు ఉచితంగా వేస్తారని ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం ముదిగొండ మండల పశువైద్యశాలలో ప్రజా ప్రతినిధులతో ప్రారంభించడం జరుగుతుందని ముదిగొండ పశు వైద్యశాల వైద్యులు డా॥ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మేడేపల్లి సొసైటీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీకు రాజీనామా

*ముదిగొండ,మార్చి 14, ప్రభాతవార్త :*

మేడేపల్లి గ్రామానికి చెందిన సామినేని వెంకటయ్య గత సొసైటీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నిక మేడేపల్లిలో విజయం సాదించి సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామినేని రమేష్ కూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచ్‌గా గెలుపొందారు. ప్రస్తుతం ఈ ఇరువురు తమ వ్యక్తిగత కారాణాల వల్ల బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లుగా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రేవంత్‌రెడ్డిని కల్సి కృతజ్ఞతలు తెలిపిన నేతలు

*నేలకొండపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రేస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసేందు కు క్యాబినెట్ నిర్ణయించడం పట్ల నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రసిడెంట్ రేగూరి హనుమంతరావు దంపతులు, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, కాంగ్రేస్ నాయకుడు దోసపాటి చంద్రశేఖర్ దంపతులు హర్షం ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాతగుప్తా ఆధ్వర్యంలో పలువురు వాసవి క్లబ్స్ ప్రతినిధులు గురువారం హైదరాబాద్ వెళ్ళి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డిని కల్సి పూలబొకేలను అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు అధ్యక్షురాలు వల్లభు పరిమళ, రీజియన్ సెక్రటరీకొత్తకరుణ పాల్గొన్నారు.

# 108 పైలెట్ ట్రైనింగ్‌లో రామకృష్ణ ప్రధమ స్థానం

*నేలకొండపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*



ఇటీవల భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో జరిగనటువంటి 108 పైలెట్ ట్రైనింగ్‌లో నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు చెందిన 108 అంబులెన్స్ వాహనం డ్రైవర్ పాలడుగు రామకృష్ణ ప్రధమ స్థానంలో నిలిచారు. ప్రధమ స్థానం పొందిన పాలడుగు రామకృష్ణకు జిల్లా మేనేజర్ భూమా నాగేంద్ర, ఎంఈ ప్రణయ్, సాయికిరణ్‌లు పాల్గొన్నారు.

# నేటి నుండి పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం నుండి ఏప్రిల్ 14వరకు పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.గోపికృష్ణ గురువారం తెలిపారు.ఆవు జాతి, గేదే జాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలి

**అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు సమర్ధవంతంగా పనిచేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**ఖమ్మం,మార్చి14, ప్రభాతవార్త:**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు.గురువారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఏర్పాటుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.నూతన కలెక్టరేట్ వీడియో కాన ్ఫరెన్స హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్,అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యాక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహన బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన




మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వపాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటలను సత్వరమే ఏర్పాటు చేయాలని, సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారని అన్నారు.గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని కమిటీ అద్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠవాలలో చదివే విద్యార్ధుల తల్లుల కమిటి సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటి ఉంటుందని అమ్మపాఠశాల నిర్వహణ కమిటికి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్ధుల స్కూలు యూని ఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని,జిల్లాలో ఉన్న విద్యార్ధుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూని ఫాంలో కుట్టే సామర్ధ్యం గల మహిళా సంఘాల ను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని



సిఎస్ కలెక్టర్లకు సూచించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులకు మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని సదరు ఇంజనీర్లు క్షేత్రస్ధాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్యకు కలెక్టర్‌కు సమర్పించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పన్నులు జిల్లా సమాఖ్యకు కేటాయించాల్సి ఉంటుందని, డిఎంఎఫ్టి, ప్రత్యేక అబివృద్ధి నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌళిక వసతులు చేపట్టాలని అన్నారు.పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపిడివో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎంబుక్‌లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెల్లింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్ ఏ.డి.మైన్స్ సంజయ్‌కుమార్, పిఆర్ ఇఇ వెంకటరెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ గాంధీనగర్‌లో శ్రీకనకదుర్గ అమ్మవారి నాలుగవ జాతర మహోత్సవములు ఏప్రిల్ 08వ తేదీ నుంచి 10వ తే వరకు జరగనున్నాయి. కాగా గురువారం జాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా జాతర నిర్వహణ కమిటీ ఆవిష్కరించింది.

# భద్రాచలం రామాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి



**- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 14 – ప్రభాతవార్త:**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయం అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిదనదం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాచలం రామాలయ అభివృద్ధి ప్రణాళిక, భూ సేకరణ తదితర అంశాలపై దేవాదాయ, రెవెన్యూ, భూమి, కొలతలు, గ్రామ



పంచాయతీ, ఐటీడీఏ అధికారులతో కలెక్టర్ ప్రియాంక ఆల సమీక్షించారు. ఆలయ అభివృద్ధికి భూ సేకరణకు భద్రాచల తహసీల్దార్, పంచాయతీ ఈవో, రామాలయ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, మండల సర్వేయర్‌తో కూడిన జాయింట్ కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా భూ నిర్వాసితులకు ఆరనఅండ్ఆర్ ప్యాకేజీ కింద ఇవ్వాల్సిన అనుకూలమైన భూమిని గుర్తించాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసి సోమవారం నాడు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏపీవో జనరల్ డేవీడ్ రాజ్, భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్, భూమి కొలతలు, సర్వే ఏడీ కుసుమకుమారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రమాదేవి, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, కలెక్టరేట్ భూ సేకరణ సీనియర్ సహాయకులు యాసిన్ పాషా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

**పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు ప్రణాళిక**

**సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా తనిఖీలు**

**ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అమలుపర్చాలి**

**నాన్ బెయిలబుల్ వారెంట్ల విషయాల్లో జాగ్రత్తలు**

**క్రైం ఖమ్మం,మార్చి14,ప్రభాతవార్త :**



రానున్న పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని ప్రశాంతంగా నిర్వహించడానికి సరిహద్దు పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల సరిహద్దు, జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం సమిష్టి కృషితో ముందుకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు తెలిపారు. ఖమ్మంజిల్లా రూరల్ ఏసిపి బి.తిరుపతిరెడ్డి, కల్లూరు ఏసిపి వి.రఘు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి బి.ప్రసన్నకుమార్‌తో పాటు మైలవరం నందిగామ ఏసిపిలు మురళీమోహన్ కిరణ్‌కుమార్,ఎస్‌బిఏసిపి పార్ధసారధిల బృందంతో కూడిన అధికారులు ఈ సమావేశం నిర్వహించారు.ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పటిష్ట బందోబస్తు మద్యం,నగదు నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద దృష్టి సారించారు.ప్రధానంగా అంతర్‌జిల్లా పోలీస్ ప్రవేశ నిష్క్రమణ మార్గాల్లో 24గంటల చెక్‌పోస్టులను పకడ్బందీగా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని తద్వారా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సమావేశంలో చర్చించి నిర్ణయించారు.గంజాయి,మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణకు పోలీసులు పరస్పర సమాచార మార్పిడితో కట్టడి చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి పర్యరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు,యంత్రాంగం అవసరమైన చర్యలు పటిష్ట బందోబస్తు నాన్‌బెయిలబుల్ వారెంట్ల విషయాల్లో సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు.పూర్వపు దొంగలు నేరస్తులు సంచార కట్టడి ఇంటిలిజెన్స్ సమాచారం చేరవేయడంలో గతంలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా నియంత్రిస్తూ ప్రణాళిక రూపొందించాలన్నారు.జిల్లా సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పోలీస్ అధికారులు వ్యాట్సప్ రూపంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించుకోవాలన్నారు.సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల కమీషనర్ మార్గదర్శకాలనుగుణంగా తనిఖీలు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకొని ఎన్నికల పూర్తయ్యే వరకు పర్యవేక్షించాలని సరిహద్దు జిల్లాల రాష్ట్రాల పోలీస్ అదికారులు స్పష్టం చేశారు.

## పురుషాదిపత్యం అధిక్యతను నిరోదించండి

**జిల్లా సమాఖ్య కార్యదర్శి లలితా దేవి**

**రఘునాథపాలెం, మార్చి 14, ప్రభాతవార్త:-**



చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికి పదవుల్లో ఉన్న మహిళలను కాదని పురుషాదికతను ప్రదర్శిస్తున్నా వారిని నిరోదించాలని మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి అన్నారు.రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్‌నగర్‌లో గురువారం మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆమె హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ రిజర్వేషన్ ఓ ప్రవాసంగా మారాయి అని దానిని రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు.ఏడున్నార దశాబ్దాల కాలంలో స్వాతంత్ర్యం వచ్చే నాటికి మహిళల పట్ల వివక్షత ఇంకా పోలేదని మరింత పెరిగిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తాటి నిర్మల,చంద్రకళ, వినోద, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.